# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 30-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:109 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## గగనతలంపై ఆంక్షలు ఎత్తివేసిన ఇరాన్

ఇజ్రాయెల్‌తో తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో మూసివేసిన తమ గగనతలాన్ని అంతర్జాతీయ విమాన సర్వీసుల కోసం తిరిగి తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దేశంలోని మధ్య, పశ్చిమ ప్రాంతాల మీదుగా విమానాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు ఆ దేశ రోడ్లు, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## కడుపునొప్పితో ఆసుపత్రికి వెళ్లింది..

కడుపునొప్పిగా ఉందని ఆస్పత్రికి వెళ్లిన ఓ మహిళ గంట వ్యవధిలోనే ఓ బిడ్డకు జన్మనిచ్చిన ఆశ్చర్యకరమైన ఘటన చైనాలో వెలుగుచూసింది. తాను గర్భవతినన్న విషయమే తెలియకపోవడంతో, ఈ పరిణామం చూసి ఆమె పూర్తిగా నివ్వెరపోయింది. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. మధ్య చైనాలోని హుబే ప్రావిన్స్‌కు చెందిన ఎజౌ నగరంలో జూన్ 16న ఈ వింత సంఘటన చోటుచేసుకుంది.




నెరవేరిన రైతుల కల...

02

### నిజామాబాద్ లో 'పసుపు బోర్డు'ను ప్రారంభించిన

# కేంద్రమంత్రి అమిత్ షా

- నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా
- 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని వెల్లడి
- పసుపు పంటకు నిజామాబాద్ రాజధాని లాంటిదని వ్యాఖ్య
- 2030 నాటికి బిలియన్ డాలర్ల పసుపు ఎగుమతులే ప్రభుత్వ లక్ష్యం
- రైతుల కోసం ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ, పంటకు జియో ట్యాగింగ్
- బోర్డు చైర్మన్‌గా తెలంగాణ వ్యక్తినే నియమించామని స్పష్టం



హైదరాబాద్,జూన్29,(నిజం చెపుతాం) తెలంగాణ పసుపు రైతులు నాలుగు దశాబ్దాలుగా కంటున్న కలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిజం చేసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆదివారం నాడు నిజామాబాద్ పర్యటనలో భాగంగా ఆయన వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతుల అభ్యున్నతికి, పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు."పసుపు పంటకు నిజామాబాద్ ఒక రాజధాని లాంటిది. అలాంటి చోట నా చేతుల మీదుగా పసుపు బోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని అమిత్ షా తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

# ఉత్తరాఖండ్‌లో వర్షాలు..

- చార్ ధామ్ యాత్రకు బ్రేక్
- దేవభూమిలో జలప్రళయం.. యాత్రికులకు కీలక సూచన
- యాత్ర నిలిపివేత, పలు మార్గాలు మూసివేత
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సీఎం పుష్కర్ సింగ్ ధామి విజ్ఞప్తి

02



జూన్29,(నిజం చెపుతాం) దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా జనజీవనం స్తంభించింది. ఈ నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని చార్‌ధామ్ యాత్రను 24 గంటల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ముందుజాగ్రత్త చర్యగా చార్‌ధామ్ యాత్రను నిలిపివేస్తున్నట్లు గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే మీడియాకు తెలిపారు.

### ఏడాదిన్నరలో పోలవరం

# పూర్తి చేస్తాం

- పోలవరం పూర్తి చేసి తీరుతాం.. ఏపీ సీఎం చంద్రబాబు
- చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం



02

- భవిష్యత్తులో చేయబోయే పనులు ప్రజలకు వివరించండి
- టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ క్యాడర్ కు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,జూన్29,(నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్టును ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని, ఎట్టిపరిస్థితుల్లోనూ 2027 లోగా ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు.



### విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో

# కాల్పుల కలకలం

**దోపిడీ దొంగలపై పోలీసుల ఫైరింగ్**

- పల్నాడు జిల్లాలో విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీకి విఫలయత్నం
- పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు వద్ద అర్ధరాత్రి ఘటన
- మూడు రౌండ్ల కాల్పులు జరిపిన పోలీసులు
- పోలీసుల కాల్పులతో చీకట్లోకి పరారైన దుండగులు

జూన్29,(నిజం చెపుతాం) పల్నాడు జిల్లాలో ప్రయాణికులతో వెళుతున్న విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో గత అర్ధరాత్రి కొందరు దుండగులు దోపిడీకి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన రైల్వే పోలీసులు కాల్పులు జరిపారు. పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కాల్పులతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు.రైలు తుమ్మలచెరువు వద్దకు రాగానే ఓ ముఠా రైలులోకి ప్రవేశించి చోరీకి సిద్ధమైంది. గమనించిన రైల్వే భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దుండగులను చెదరగొట్టేందుకు గాల్లోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. తుపాకీ శబ్దాలతో భయపడిపోయిన దొంగలు, దోచుకోవడానికి తెచ్చిన వస్తువులను అక్కడే వదిలేసి చీకట్లోకి పరారయ్యారు. కొద్దికాలంగా బీహార్, మహారాష్ట్రకు చెందిన అంతర్రాష్ట్ర ముఠాలు రైళ్లలో దోపిడీలకు పాల్పడుతున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే ఈ ముఠాలు రెండుసార్లు దొంగతనాలకు పాల్పడ్డాయని, శనివారం రాత్రి మూడోసారి దోపిడీకి ప్రయత్నించడంతో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు.

# పూరీ రథయాత్రలో అపశ్రుతి

- పూరీ రథయాత్రలో విషాదం.. తొక్కిసలాట ఘటన
- గుండిచా ఆలయం వద్ద జరిగిన దుర్ఘటనలో ముగ్గురు భక్తుల మృతి
- మృతుల్లో ఇద్దరు మహిళలు, మృతులంతా ఖుర్దా జిల్లా వాసులు
- ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో తీవ్ర అపశ్రుతి
- రథయాత్ర ఆలస్యం కావడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ దుమారం



02

### కేసీఆర్, కేటీఆర్‌ల ప్రమేయం లేకుండా ఫోన్

# ట్యాపింగ్ జరగదు

- మహా న్యూస్ పై బీఆర్ఎస్ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండన
- సినీ ప్రముఖులు, జడ్జిల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేయాల్సి వచ్చింది? అంటూ ప్రశ్న
- మహిళల ఫోన్లు ట్యాప్ చేసి వారి కుటుంబాల్లో చిచ్చుపెట్టారని ఆగ్రహం
- అభ్యంతరాలుంటే దాడులు కాదు, చట్టపరంగా ముందుకెళ్లాలని హితవు



02

### కేటీఆర్, చంద్రబాబులా దొడ్డిదారిలో


# రాజకీయాల్లోకి రాలేదు

- కేటీఆర్ ఉద్యమం నుంచి వచ్చారు, చంద్రబాబులా దొడ్డిదారిలో రాలేదన్న ప్రవీణ్ కుమార్
- కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న
- ఇప్పుడు మహా న్యూస్‌పై దాడిని ఖండిస్తూ నేతల గగ్గోలు పెడుతున్నారని ఆగ్రహం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహా పలువురు నేతలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు



02



# పాకిస్థాన్‌లో భూకంపం

- రిక్టర్ స్కేలుపై 5.2గా నమోదైన తీవ్రత
- భూ అంతర్భాగంలో 150 కిలోమీటర్ల లోతున కేంద్రం
- వెల్లడించిన భారత నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ
- ప్రస్తుతానికి ప్రాణ, ఆస్తి నష్టంపై సమాచారం లేదు
- తరచూ భూకంపాలకు టెక్టోనిక్ ప్లేట్ల కదలికలే కారణం

పాకిస్థాన్‌లో ఆదివారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించింది. దేశంలోని మధ్య ప్రాంతంలో భూమి తీవ్రంగా కంపించడంతో ప్రజలు నిద్రలోనే ఉలిక్కిపడి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు.

## ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు.. చార్ ధామ్ యాత్రకు బ్రేక్

ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు.. చార్ ధామ్ యాత్రకు ముందుజాగ్రత్త చర్యగా చార్‌ధామ్ యాత్రను నిలిపివేస్తున్నట్లు గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే మీడియాకు తెలిపారు. హరిద్వార్, రుషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, వికాస్‌నగర్ వంటి కీలక ప్రాంతాల్లో యాత్రికులను సురక్షిత ప్రాంతాల్లో ఆపివేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరిస్థితులు చక్కబడే వరకు యాత్రికులు ఎక్కడివారు అక్కడే ఉండాలని ఆయన సూచించారు.రహదారుల మూసివేతవర్షాల కారణంగా పలు ప్రధాన రహదారులు మూతపడ్డాయి. చమోలీ జిల్లాలోని నందప్రయాగ్ భానర్పానీ వద్ద కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ జాతీయ రహదారిని మూసివేసినట్లు జిల్లా పోలీసులు ప్రకటించారు. యాత్రికులు, స్థానికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ భరోసా ఇచ్చారు. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.బ్రేక్

## వాళ్లిద్దరికీ తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యం: మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లకు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఒక మీడియా ఛానల్‌పై బీఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.వివిధ వర్గాల ఫోన్లను ట్యాప్ చేయడంపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాజకీయ నేతలే లక్ష్యమైతే, వారి కుటుంబ సభ్యులైన మహిళల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేశారు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సినీ తారలు, న్యాయమూర్తులు, మహిళా అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్యల వల్ల ఎంతో మంది కుటుంబాల్లో లేనిపోని చిచ్చు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినీ ప్రముఖుల వ్యక్తిగత సంభాషణలను దొంగచాటుగా వినాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు.దైనా విషయంపై అభ్యంతరాలు ఉంటే, ప్రజాస్వామ్యంలో చట్టపరంగా పోరాడాలని, అంతేగానీ మీడియా సంస్థలపై భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని మహేశ్ కుమార్ గౌడ్ హితవు పలికారు. బీఆర్ఎస్ నాయకత్వం ఇటువంటి దాడులను ప్రోత్సహించవద్దని, చట్టపరమైన మార్గాలను అనుసరించాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిజానిజాలు విచారణలో తేలతాయని, బాధ్యులెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని ఆయన అన్నారు.

## చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శనాస్త్రాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహా పలువురు నేతలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కేటీఆర్ విషయంలో ఒకలా, ఇతరుల విషయంలో మరోలా వ్యవహరిస్తూ తమ రెండు నాల్కల ధోరణిని బయటపెట్టుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. మహా న్యూస్ కార్యాలయంపై దాడి జరిగిందని ఆరోపణలు రాగానే ఖండనలు గుప్పిస్తున్న నేతలు, గతంలో జరిగిన ఘటనలను ఎందుకు విస్మరించారని ఆయన నిలదీశారు."బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చంద్రబాబులా దొడ్డిదారిలో రాజకీయాల్లోకి రాలేదు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాడి, ఇప్పటికీ ఉ ద్యమ సంబంధిత కేసులు ఎదుర్కొంటున్న నాయకుడు ఆయన" అని అన్నారు. అలాంటి కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మహా న్యూస్ అభ్యంతరకర థంబ్‌నెయిల్స్ పెట్టినప్పుడు చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆరోపించారు.గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావిస్తూ, నేతల తీరును ప్రవీణ్ కుమార్ తప్పుబట్టారు. "గతంలో టీడీపీ కార్యకర్తలు డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థపై దాడి చేసినప్పుడు చంద్రబాబు ఎందుకు స్పందించలేదు? ఇప్పుడు మహా న్యూస్‌పై దాడి జరిగిందని తెలియగానే పవన్ కల్యాణ్, చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీపీఐ నేతలు ఖండిస్తున్నామని అరవడం విడ్డూరంగా ఉంది. చంద్రబాబుకో న్యాయం, కేటీఆర్‌కో న్యాయమా?" అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు.అసెంబ్లీలో తన భార్యను వైసీపీ నేత కొడాలి నాని దుర్భాషలాడారని ఆరోపిస్తూ చంద్రబాబు కన్నీళ్లు పెట్టుకున్నారని, ప్రెస్ మీట్ పెట్టి ఏడ్చిన విషయాన్ని ప్రవీణ్ కుమార్ ప్రస్తావించారు. "తన కుటుంబం విషయంలో అంతలా స్పందించిన చంద్రబాబు, కేటీఆర్ వ్యక్తిత్వ హననం జరుగుతున్నప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని నిలదీశారు.

# పూరీ రథయాత్రలో అపశ్రుతి.. తొక్కిసలాటలో ముగ్గురి మృతి

ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో యాత్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు రథయాత్ర ఆలస్యం కావడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ దుమారం చెలరేగింది.జగన్నాథ ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్రలో భాగంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి విగ్రహాలతో కూడిన మూడు పవిత్ర రథాలు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని గుండిచా ఆలయానికి చేరుకున్నాయి. ఈరోజు తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో రథాలు గుండిచా ఆలయం వద్దకు రాగానే, స్వామివార్ల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. రథాలు సమీపించే కొద్దీ ఒక్కసారిగా జనసందోహం పెరిగిపోయింది. ఈ క్రమంలో కొందరు భక్తులు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగింది.ఈ దుర్ఘటనలో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను ప్రభాతి దాస్, బసంతి సాహు, ప్రేమకాంత్ మహంతిగా గుర్తించారు. వీరంతా పూరీ రథయాత్ర కోసం ఖుర్దా జిల్లా నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన జరిగిన ప్రదేశంలో గుంపును నియంత్రించడానికి పోలీసులు సరైన ఏర్పాట్లు చేయలేదని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.ఇక, రథయాత్ర ఆలస్యం కావడంపై రాజకీయ వివాదం రాజుకుంది. బీజేడీ అధినేత, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఈ పరిస్థితిని దారుణమైన గందరగోళంగా అభివర్ణించారు. "మనం చేయగలిగింది ప్రార్థించడం మాత్రమే. ఈ ఏడాది ఈ దివ్యమైన ఉత్సవానికి నీలినీడలు అలుముకునేలా చేసిన ఈ గందరగోళానికి



బాధ్యులైన వారందరినీ మహాప్రభు జగన్నాథుడు క్షమించాలి" అని ఆయన అన్నారు.నవీన్ పట్నాయక్ వ్యాఖ్యలపై ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పరోక్షంగా స్పందించారు. బీజేడీ అనవసరంగా రాజకీయ ప్రకటనలు చేస్తోందని విమర్శించారు. "గతంలో బీజేడీ ప్రభుత్వం తప్పులు చేసి జగన్నాథుడిని అవమానించింది. 1977 నుంచి రథాలు ఎప్పుడూ రెండో రోజే గుండిచా ఆలయానికి చేరుకునేవి" అని ఆయన తెలిపారు.సంప్రదాయం ప్రకారం జగన్నాథ, బలభద్ర, సుభద్రల విగ్రహాలతో కూడిన రథాలను గుండిచా ఆలయానికి తీసుకువస్తారు. అక్కడ దేవతలు వారం రోజుల పాటు బస చేసి, ఆ తర్వాత తిరిగి జగన్నాథ ఆలయానికి చేరుకుంటారు. అయితే, ఈసారి యాత్ర ఆలస్యం కావడం, తొక్కిసలాట జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసింది.

# నెరవేరిన రైతుల కల... నిజామాబాద్ లో 'పసుపు బోర్డు'ను ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా

పసుపు పంటకు నిజామాబాద్ ఒక రాజధాని లాంటిది. అలాంటి చోట నా చేతుల మీదుగా పసుపు బోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని అమిత్ షా తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణకు పసుపు బోర్డును సాధించడం కోసం బీజేపీ ఎంపీలు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. వారి పోరాట ఫలితంగానే బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా, దానికి ఛైర్మన్‌గా తెలంగాణకు చెందిన వ్యక్తినే నియమించామని ఆయన తెలిపారు.నిజామాబాద్ పసుపుకు ప్రపంచ మార్కెట్లో గొప్ప పేరుందని, దాని ప్రాధాన్యతను మరింత పెంచాల్సిన అవసరం ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. పసుపు కేవలం ఒక పంట కాదని, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ క్యాన్సర్ గుణాలున్న ఒక దివ్య ఔషధమని ఆయన కొనియాడారు. "2030 సంవత్సరం నాటికి ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) విలువైన పసుపు ఉత్పత్తులను భారతదేశం నుంచి ఎగుమతి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ బోర్డు ద్వారా రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ అందిస్తామని, తద్వారా దిగుబడి, నాణ్యత పెంచేందుకు తోడ్పడతామని అమిత్ షా వివరించారు. నిజామాబాద్ పసుపునకు ప్రత్యేక గుర్తింపు కోసం ఇప్పటికే జియో ట్యాగింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించామని వెల్లడించారు. భారత్ కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులు ఆర్థికంగా మరింత ప్రయోజనం



పొందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎంపీలు ధర్మపురి అర్వింద్, డాక్టర్ కె. లక్ష్మణ్, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ కేతిరెడ్డి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిన్నరలో పోలవరం పూర్తి చేసి తీరుతాం..

ఈ ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని చంద్రబాబు విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళు తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.సుపరిపాలనలో తొలి అడుగు.."అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఎన్నికల్లో దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేశాం. సంక్షేమం అంటే ఏంటో చూపించిన పార్టీ మనది. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం. భవిష్యత్తులో ఏం చేస్తామో స్పష్టంగా చెప్పాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. పింఛన్ల పెంపు, పంటలకు గిట్టుబాటు ధర, అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు మంజూరు, వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.కేంద్రం సహకరిస్తోంది..కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపీకి సహకరిస్తోందని చంద్రబాబు చెప్పారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది. స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని చంద్రబాబు చెప్పారు.

# యూసుఫ్‌గూడాలో హిందూ సేవా సమితి సాంస్కృతిక కార్యక్రమం






సోమాజిగూడ, జూన్ 29(నిజం చెప్తాం): హైదరాబాదులోని యూసుఫ్‌గూడా కొట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం వేదికగా హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ధార్మిక, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి భక్తులు, ప్రతినిధులు పాల్గొంటున్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫిలిప్పీన్స్ నుంచి వచ్చిన వారు కూడా ఈ సాంస్కృతిక వేడుకల్లో సాక్షిగా ఉన్నారు.అందులో భాగంగా 100 మందికి వీణ కార్యక్రమాన్ని శ్రీమతి దుర్గా మైత్రేయి నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. 150 మంది పాల్గొనటంతో భాగవద్గీత పారాయణం శ్రీమతి దుర్గా మైత్రేయి ఆధ్వర్యంలో జరుగుతోంది. అలాగే 150 మంది తో ప్రత్యేక కార్యక్రమం శ్రీమతి దుర్గా మైత్రేయి, సపిటీ సమన్వయంతో కొనసాగుతోంది. 250 మంది కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శనలో గురు కుమారి కోకా విజయలక్ష్మి, ఎ. రవి కూచిపూడి, స్నేహా, పావని, కోమల్, శ్రీలక్ష్మి తదితరులు తమ ప్రతిభను చూపిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీ వేణు గోపాల చారి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ నల్లూరి రామచంద్రరావు, భట్టి విజయసారథి, గంగాధర్ శాస్త్రి పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమ నిర్వహణకు సుబ్రహ్మణ్యం తోడ్పాటును అందిస్తున్నారు.ఇక హిందూ సేవా సమితి కొత్త కార్యవర్గాన్ని కూడా పరిచయం చేశారు. సమితి అధ్యక్షుడిగా డి.వి. రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడిగా బి.సి.ఎస్.వి. సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా డి. నిర్మల, సంయుక్త కార్యదర్శిగా యు. లక్ష్మణ్, ఖజాంచీగా పి. నాగ శిరోమణి బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఏ. దుర్గా మైత్రేయి, ఎం. రవి కిరణ్, ఎం. సుబ్రహ్మణ్యం, టి. రాజ్ కుమార్, డి. నిరంజన్ కుమార్, కె. ఉమామహేశ్వరి, కె. సుజాత, కె. సుబ్రహ్మణ్యం, హనుమ్ కుమార్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసత, సాంస్కృతిక చైతన్యం పెంపొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు పాల్గొని ఈ పవిత్ర సదసుకు తోడ్పాటును అందించాలనీ వారు కోరారు.

## సాధువెల్లి పాల సొసైటీ చైర్మన్ గా డొంకెన నర్సింహులు

యాదగిరిగుట్ట,జూన్29(నిజంచెపుతాం)సాధువెల్లి మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించరు చైర్మన్ గా డొంకెన నర్సింహులు ను 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా దయ్యాల రాములు, ఇంజ అశోక్,జలిగం వెంకట్ నర్సు ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సింహులు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అయ్యాలం, లక్ష్మయ్య,వెంకట్ రెడ్డి,అంజయ్య,ఇంజ శ్రీను, నరసయ్య మరియు పాడి రైతులు పాల్గొన్నారు.



## జర్నలిజం ముసుగులో బ్రోకరిజం

**- ఆంధ్రా మీడియా బ్లేమ్ గేమ్**
**- కూచిమల్ల సుధాకర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు**



వలిగొండ జూన్ 29 (నిజం చెపుతాం)తెలంగాణ ఆత్మ గౌరవాన్నే సవాల్ చేసేలా విషపు రాతలు ఆంధ్రా పత్రికలు, టీవీల టార్గెట్ బీఆర్ఎస్ కేసీఆర్ ఫ్యామిలీ ఎల్లో మీడియా గోబెల్స్ గేమ్ షోకు రేవంత్, చంద్రబాబులే స్పాన్సర్స్ తెలంగాణ విధ్వంసానికి రేవంత్ రెడ్డి, చంద్రబాబుల జాయింట్ ఆపరేషన్ పచ్చ మీడియా, బీజేపీలు కూడా తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగస్వాములే అని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక కేటీఆర్ పై దుష్ప్రచారం కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆంధ్రోళ్ల పేపర్లు, టీవీల్లో పచ్చి అబద్ధాలు నూరి పోస్తున్నారు. అన్నం పెడుతున్న పురిటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రాకు అభయ హస్తం బీఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం, తెలంగాణను నిలబెడతాం కేసీఆర్ ఫ్యామిలీ, బీఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తరిమి కొడతాం మెంటల్ సీఎం చంద్రబాబు, రెంటల్ సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో నడుస్తున్న పచ్చ మీడియా కంపు తెలంగాణకు తలవంపుగా మారిందని వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్ ఆదివారం పత్రిక ప్రకటనలో మండిపడ్డారు. ఎల్లో మీడియా తెలంగాణలో తిష్టవేసి జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, కేసీఆర్ ఫ్యామిలీ ప్రతిష్ఠను మసకబార్చేల బ్లేమ్ గేమ్ ఆడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఆంధ్రా పత్రికలు, టీవీలు కేసీఆర్ ఫ్యామిలీని, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ గా చేసుకొని విషపు రాతలు రాస్తున్నాయని, తప్పుడు కథనాలు చూపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎల్లో మీడియా గోబెల్స్ గేమ్ షోకు రేవంత్, చంద్రబాబులే స్పాన్సర్స్ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విధ్వంసానికి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు జాయింట్ ఆపరేషన్ కు తెరదీశారని, పచ్చ మీడియా, బీజేపీలు కూడా ఈ కుట్రలో భాగస్వాములేనని అన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకనే ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నల్లో ఒక పథకం ప్రకారం ఎల్లో మీడియా దుష్ప్రచారం సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దగుల్బాజీ చానెల్ లో కేటీఆర్ పై ప్రసారం చేస్తున్న నీచమైన కట్టుకథలను అన్నం తినే ఎవరైనా జర్నలిజం అంటారా? అని ఆయన నిలదీశారు. కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా, వ్యక్తిగత జీవితాన్ని కించపరిచేలా ఎల్లో మీడియా అబద్ధాలు వండి వారుస్తుందన్నారు. ఇలాంటి జుగుప్సాకరమైన కథనాల వెనుక ఉండి అన్నం పెడుతున్న పురిటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి గురించి తెలంగాణ ప్రజలకు అంతా తెలుసని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటుకు నోటు కేసు బాస్ చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకోవడానికి తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రాకు అభయ హస్తం అందిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరంపై నిందలు మోపుతూ వేసిన కమీషన్, హైదరాబాద్ కు విశ్వ ఖ్యాతి తెచ్చిన ఈ%-%ఫార్ములా కారు రేస్ పై ఏసీబీ విచారణ, ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ దర్యాప్తు వంటివన్నీ రేవంత్ రెడ్డి, చంద్రబాబుల డైరెక్షన్ లో రూపుదిద్దుకున్న తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగమేనని అన్నారు. గోతి కాడి గుంటనక్క కాంగ్రెస్ జిత్తులమారి రాజకీయం ఇక సాగదని, బీఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతామని, పడిపోతున్న తెలంగాణను మళ్లీ నిలబెడతామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ఫ్యామిలీ, బీఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తెలంగాణ రాష్ట్ర పొలిమేరలు దాటిపోయేలా తరిమికొడతామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వలిగొండ జూన్ 29 (నిజం చెపుతాం) మండల పరిధిలో అరూరు గ్రామంలో అనారోగ్యంతో బోళ్ల శేఖర్ మృతి చెందగా ఆదివారం అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్, సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు, పాల సంఘం డైరెక్టర్లు బుర్ర శ్రీశైలం, రెబస్ సత్తయ్య, దామెర అంజయ్య, జినుకల మల్లేష్, మర్రి ముత్యాలు, రెబస్ నరసింహ, అర్జున్, దోతీ కిష్టయ్య, మర్రి నాగరాజు, సిద్దయ్య, నిమ్మల రామచంద్రు, బోళ్ళ నరసింహ, లింగస్వామి, ఉదేష్, కృష్ణ వేముల కిష్టయ్య, కసిరబోయిన మహేష్, వెంకటేష్, అంజయ్య, చిలకమర్రి శ్రీనివాస్ చారి, రెబస్ నరేష్, బలపాక స్వామి, పందిరి సంపత్, ఆకుల మచ్చగిరి, బోలుగుల రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుక...

**- : శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం**

నకిరేకల్ జూన్ 29( నిజం చెపుతాం ) ఆదివారం నకిరేకల్ పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదినం సందర్భంగా ఘనంగా ఆయన జన్మదినం నిర్వహించడం జరిగింది., పన్నాలగూడెం నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 45 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ఏకైక వ్యక్తి సాగర్ అన్న.. ఆయన ధన్యజీవి నా గెలుపుకై అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు



## కమ్మ గూడెం గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు జూన్ 29 (నిజం న్యూస్): మునుగోడు పట్టణంలోని కమ్మగూడెం గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన విద్యార్థినులు ఆదివారం తమ పిల్లల్ని కలవడానికి మునుగోడు పట్టణంలోని కమ్మ గూడెం గురుకుల హాస్టల్ దగ్గరికి పేరెంట్స్ రావడంతో.. హాస్టల్ గేటు ముందు పెద్ద సంఖ్యలో పేరెంట్స్ ఉండడాన్ని చూసి అటుగా వెళుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన వాహనాన్ని ఆపారు. మధ్యాహ్నం 1:30 గంటలకు పిల్లల్ని కలవడానికి అనుమతి ఉండడంతో.. పేరెంట్స్ అందరు గేటు దగ్గర ఎదురుచూస్తున్నారు.పాఠశాలలోకి వెళ్లి 1:00 గంటకి లోనికి అనుమతి ఇవ్వండని డ్యూటీ టీచర్స్ చెప్పారు. విద్యార్థినిలు నీరు రావడంలేదని, భోజనం సరిపడా పెట్టడం లేదని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు నీటి సమస్య ఎందుకు వస్తుందని డ్యూటీ డాక్టర్స్ అడగడంతో విద్యుత్ సరఫరా సరిగా లేదని చెప్పారు వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమస్య లేకుండా చూడాలన్నారు.మెస్ కాంట్రాక్టర్ ను క్వాలిటీతో సరిపడా భోజనం పెట్టాలని, మరోసారి విద్యార్థినుల నుండి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని, మరోసారి ఇలా జరగకుండా చూడాలని హెచ్చరించారు...



## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్**

రాజపేట,జూన్29(నిజంచెపుతాం)గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు.బీజేపీ రాజపేట మండల అధ్యక్షుడు మేకల రమేష్ అధ్యక్షతన రాజాపేట లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఆవాస్ యోజన,పి.ఎం కిసాన్, రైతులకు ఎరువులపై సబ్సిడీ, వడ్ల కొనుగోలు, ఉపాధి హామీ, గ్రామాల్లో సీసీ రోడ్లు,డంపింగ్ యార్డ్స్,స్మశాన వాటికలు,విశ్వకర్మ,ముద్ర రుణాలు వంటి సంక్షేమ పథకాలు గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలం బలోపేతం చేసి, గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు,బింగి శ్రీనివాస్,మెండు భగవాన్ రెడ్డి, గాండ్ల నర్సింగరావు,కాకల్లా నవీన్ మరియు బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పిట్టగూడం గ్రామంలో 43 కుటుంబాలకు విద్యుత్ మీటర్లుల పంపిణీ కార్యక్రమం





**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీద విద్యుత్ మీటర్లు అందజేత...**
**- వై.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి**

మోటకొండూరు: జూన్ 29(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని చాడ మధిర పిట్టలగూడెం గ్రామంలో 2023 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పిట్టలగూడెం గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ కనెక్షన్,మీటర్ల ను తన సొంత నిధులతో మీటర్ కనెక్షన్ ఇప్పించిన రాష్ట్ర నాయకులు వై.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి, ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతులమీదుగా పిట్టలగూడెం గ్రామ ప్రజలకు విద్యుత్ మీటర్ల ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల నియామకం

హుజూర్ నగర్ జూన్ 29 నిజం చెపుతాం న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామ అధ్యక్షుడిగా యరగాని గురుస్వామిని, పట్టణంలోని14 వార్డు అధ్యక్షుడిగా బండి నాగేశ్వరరావు, 22వ వార్డు యూత్ అధ్యక్షుడిగా గొల్ల గోపు సందీప్ యాదవ్ ను, నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పట్టణంలోని బీసీ భవన్ లో ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించిన బీసీ బిల్లుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో హుజూర్నగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కమిటీ ల నిర్మాణం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహా చారి, బీసీ సంక్షేమ సంఘం మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల హుస్సేన్ గౌడ్, మఠంపల్లి మండల గ్రామ అధ్యక్షులు కడియాల అశోక్, లక్కవరం గ్రామ యూత్ అధ్యక్షులు, కాసర్ల సతీష్, వార్డ్ అధ్యక్షులు, ఎస్ కే అనీఫ్, కొత్తూరి బ్రహ్మచారి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, గంజి శివ, కొట్టు శేఖర్, కర్నె కృష్ణ, జక్కుల వెంకటేశ్వర్లు, మేకల వీరబాబు, సురభి వాణి, కంచర్లకుంట లలిత ,సంగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహాన్యూస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

– కొప్పుల సైదిరెడ్డి మాజీ జడ్పీటీసీ,

హుజూర్ నగర్ జూన్ 29 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులుఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ తో పాటు బిఆర్ఎస్ నేతలపై అడ్డగోలుగా ఆధారాలు లేని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మీడియా ముసుగులో విషం చిమ్ముతున్న మహాన్యూస్ ఛానెల్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొప్పుల సైదిరెడ్డి డిమాండ్ చేశారు గోపాలపురం లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఉద్యమ నేత కెసిఆర్ కుటుంబం పై కావాలని ఒక సెక్షన్ మీడియా నీచమైన దుష్ప్రచారం చేస్తుంది అన్నారు ఈ ప్రచారం ముఖ్యమంత్రి కనుసన్నలలోనే నడుస్తున్నట్లుగా తెలంగాణ సమాజం భావిస్తుంది అన్నారు జర్నలిజం ముసుగులో కొన్ని ఆంధ్ర మీడియా సంస్థల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రజాస్వామ్యం లో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా పట్ల ప్రజలలో నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు ఇటువంటి చర్యలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గాని తెలంగాణ సమాజం గాని చూస్తూ ఊరుకుండదని హెచ్చరించారు ఈ సమావేశం లో ఎంపీటీసీ చీకూరి రాజారావు సీతారాంపురం మాజీ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షులు హుస్సేన్ మియా మండల యూత్ అధ్యక్షులు వీరమళ్ళ సుందరయ్య వీరబాబు ఉపేందర్ వెంకటేశ్వర్లు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# మహమ్మద్ నిజాముద్దీన్ పార్థివదేహాన్నికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



హుజూర్ నగర్ జూన్ 29 నిజం చెపుతాం న్యూస్ లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్ గుండెపోటుతో వారి స్వగృహంలో కన్నుమూశారు ఈ సందర్భంగా వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన గోపాలపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదయ్య. మైనారిటీ నాయకులు షేక్ దస్తగిరి. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీకూరి అంజయ్య.. మాజీ సర్పంచ్ సిద్దేల బిక్షీకాల్వ పెద్ద వేంకటేశ్వరావు మాసంపల్లి సైదులు రేమీడాల అంజి..చీకురి సతిష్.. వేంకటేశ్వరావు చీకురి నాగ సైదులు తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

హుజూర్ నగర్ జూన్ 29 నిజం చెపుతాం న్యూస్ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరణ కోసం జూలై 9న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలిపిందని ఈ సందర్భంగా హుజూర్నగర్ :ఆదివారం మండల కమిటీ సమావేశం అమరవీరుల స్మారక భవనంలో కొప్పుల నాగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేతిలో పెట్టే విధంగా కొమ్ము కాయడం దారుణమని మండిపడ్డారు కార్మిక వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు రైతు పండించిన పంటకు మద్దతు చట్టం చేయాలని సూచించారు జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులు రైతులు ప్రజాసంఘాల నాయకులు పార్టీ నాయకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ల .వెంకట చంద్ర నూకల. లక్ష్మీ నరసమ్మ నెట్టి. వెంకటేశ్వర్లు పిన్నపురెడ్డి. వెంకటరెడ్డి షేక్ .సైదా షేక్. ఖాసిం మాదూరి .నరసింహ చారి సిద్దిల .వెంకటయ్య ఆవుల. సైదులు తదితరులు పాల్గొన్నారు



# ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం



**- మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి..**

మాడ్గుల జూన్ 29 (నిజం చెపుతాం):మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కొలుకులపల్లి తాజా మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి సమకూర్చిన 20వేల రూపాయలను ఇర్విన్ గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు బొడ్డు యాదయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం ఆలయ నిర్మాణదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాదేమోని దళపతి గౌడ్, పగడాల వెంకటయ్య, బావండ్లపల్లి కోటయ్య,ఆలయ నిర్వాహకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదరికం ఉన్నంత కాలం ప్రజలకు అండగా కమ్యూనిస్టు పార్టీ

**- ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకై ఎర్రజండా పోరాటం**

**-సిపిఐ డిండి మండల మహాసభలో ఎమ్మెల్సీ,సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

డిండి జూన్ 29, నిజంచెపుతాం:ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా నిలబడి పోరాడుతున్న సిపిఐ రాబోయే రోజుల్లో ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకై ఎర్రజండా పట్టుకొని పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ,సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం డిండి మండల 15వ,మహాసభ డిండి మండల కేంద్రంలోని ఈజె గార్డెన్ లో జరిగింది.అంతకుముందు పట్టణంలో ని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ఎగరవేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన మహాసభలో... ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ...ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినపార్టీ సిపిఐ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరిచే విదంగా మళ్ళీ సిలిండర్ ధర పెంచడం అన్యాయమని అన్నారు.పండించిన పంట కు గిట్టుబాటు ధర మరియు, ఎరువులు విత్తనాలు సబ్సిడి మీద ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గ ప్రధాన సమస్య అయిన పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసి నియోజకవర్గాన్ని సాగునీరు అందించాలని కోరారు.నకిలీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పొత్తును మిత్ర ధర్మంగా ప్రభుత్వ పథకాల్లో సిపిఐ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల్లో సైతం పొత్తులో భాగంగా అవగాహన మేరకు ప్రతినిధ్యం ఉన్న గ్రామాల్లో పొత్తులో భాగంగా పోటీ చేయాలని శ్రేణులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లలో పేదలకు ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. ప్రజాపాలనలో ప్రజల కిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి, బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ,నూనె వెంకటేశ్వర్లు,కేశవులు, సోమిడి శ్రీనయ్య, ఎలిమినేటి హుస్సేన్, లచ్చయ్య, మహిళా సమాఖ్య డివిజన్ ప్రధాన కార్యదర్శి బొల్లె మంజుల, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏనమల్ల నవీన్, ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్,శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.







# హరీష్ రావుకు ఘన స్వాగతం



**- స్వాగతం పలికిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

షాద్ నగర్ జూన్ 29 (నిజం చెపుతాం)బీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ గారి తండ్రి మూడవత్ గోప్య నాయక్ గారు మృతిచేందిన కారణంగా రాంబాల్ నాయక్ ని పరామర్శించడానికి వస్తున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారికి తిమ్మాపూర్ ముఖ్య కూడలి వద్ద ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, కొండారెడ్డిపల్లి మాజీ శేఖర్ పంతులు, పిఏసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ రాజ్ మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అజయ్,జంగిల్ కుమార్,బీ ఆర్ ఎస్ నాయకులు శివచారి,పద్మారావు,దినేష్ సాగర్, సుధీర్, గుట్ట రాజు, కాడాలా శ్రీశైలం, పెంజర్ల జైపాల్,అనిల్ గూడూరు సురేష్,గూడూరు గణేష్, నవాజ్ తదితరులు హరీష్ రావు కి స్వాగతం పలికారు.

# బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

**-ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలి**

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్**

వలిగొండ జూన్ 29 (నిజం చెపుతాం)బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికాన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల 14వ మహాసభ నర్సాపురం గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఎలగందుల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ.. అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకి ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, మరుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్ నాయకులు బాలగోని సత్యనారాయణ, పులిపల్పుల మల్లేశం, సల్వద్రి రవీందర్, బోడిగే సుదర్శన్, అంబటి అంజయ్య, మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్, నార్కెట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి, మేడి దేవేందర్, పోశబోయిన బొందయ్య, చేగురి పాపయ్య, సలిగంజి కృష్ణ కుమార్, బోడ సునీత, రేణుక, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈ మహాసభ చర్చించి ఈ కింది తీర్మారాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. 1. వలిగొండ మండలంలో ఉన్నటువంటి సాగునీటి కాలువలు, భీమలింగం కాలువలను పూర్తి చేసి రైతులకు సాగనిరు అందించాలి 2. భీమలింగం కాల్వను వెల్వర్తి నుండి 5 మీటర్ల వెడల్పుతో చివరి ఆయకట్టు ఆయన దుపెల్లి ఎల్లమ్మ చెరువు వరకు పొడిగించి పూర్తి చేయాలి 3. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి 4. విద్యుత్ ట్రాన్స్ ఫార%శీ%





రిపేరు సెంటర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి , 5. ముసి నది ప్రక్షాళన చేసి వ్యవసాయా రంగానికి స్వచ్ఛమైన నీరు అందించాలి 6. ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్లో ఉన్న బాకాయిలను వెంటనే విడుదల చేసి పని దినాలను పెంచాలి 7. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలి.

# శ్రీ శ్రీ అతిరం బావాసి 596వ జయంతి వేడుకలు...

శేరిలింగంపల్లి, జూన్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ లో నీ నడిగడ్డ తండాలో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ అతిరం బావాసి 596వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మరియు బంజారా గాంధీ మాజీ ఎంపీ రవీందర్ నాయక్, హైదర్ నగర్ కార్పొరేటర్ నర్నె శ్రీనివాస్, బంజారా నాయకులు జగన్ నాయక్, ఎస్ పి. నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ బంజారా బిడ్డలు సేవలాల్ మహారాజ్ సైనికులనీ, సేవలాల్ మహారాజ్ మీకు చూపించిన మార్గంలో నడవాలని సూచించారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు, రవీందర్ నాయక్ మాట్లాడుతూ బంజారా బిడ్డలు భారతదేశం స్వతంత్రం ఉద్యమం నాటి నుండి తెలంగాణ ఉద్యమం వరకు ఎక్కడ ఎనక తగ్గకుండా ముందుండి పోరాడిన ఘనత బంజారా బిడ్డలది అని సేవాలాల్ మహారాజ్ సైనికులం మనం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, శంకర్ నాయక్, గోపి నాయక్, రెడ్యానాయక్, రాఘవేంద్ర, కృష్ణ నాయక్, లక్ష్మణ్ నాయక్, లకపతి నాయక్, పీర్య నాయక్, హరి నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నూతన ప్లైఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి..





**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జూన్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు ఎస్ఆర్డిపి కింద రూ. 182.72 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 1.2 కి.మీ పొడవు మరియు 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్ లతో ఉన్న బైడైరెక్షనల్ పీజేఆర్ ప్లైఓవర్ ను ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి శిలాఫలాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు , మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి , చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ , మాజీ ఎమ్మెల్సీ దయాకర్ , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ , జిహెచ్ఎంసీ కమీషనర్ కర్ణన్ , శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ , డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి , శేరిలింగంపల్లి నియోజకవర్గం తదితర డివిజన్ ల కార్పొరేటర్లతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్ నుండి కొండాపూర్ వరకు అత్యాధునిక మల్టీ-లెవల్ ప్లైఓవర్ నిర్మాణం పూర్తైన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ ప్లైఓవర్ కు స్వర్గీయ జననేత పీ జనార్దన్ రెడ్డి నామకరణం చేసినందుకు ఎంతో సంతోషమని అన్నారు. ప్లైఓవర్ అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ ప్రజలకు, ముఖ్యంగా ఐటీ కారిడార్లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని, గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ భారీగా తగ్గుతుంది మరియు ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి 106 డివిజన్ బీసీ కులాల సంక్షేమ సంఘం మహిళా కమిటీ నియామకం.



శేరిలింగంపల్లి, జూన్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి 106 డివిజన్ బీసీ కులాల సంక్షేమ సంఘం మహిళా కమిటీనీ పాపి రెడ్డి కాలనీ రాజీవ్ గృహకల్ప మహిళా కార్యాలయం లో శేరిలింగంపల్లి బీసీ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళా సంఘం కార్యవర్గం ఏర్పాటు చేసి నూతన కమిటీని నియమించారు. ముఖ్యాతిధిగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ హాజరై కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, ముఖ్య నాయకులు నర్సింలు ముదిరాజ్ లు పాల్గొని మహిళ కార్యవర్గ నియామక పత్రాలను అందజేశారు. శేరిలింగంపల్లి 106 డివిజన్ అధ్యక్షురాలుగా ఆర్. అనిత, ఉపాధ్యక్షురాలు ఎం.. సునంద, మరియు కే. రాజమణి, సంయుక్త ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగమణి. కోశాధికారిగా ప్రతిమ లను నియమించగా వారు నియామక పత్రాలను స్వీకరించారు. మన సమస్యలతో పాటు కాలనీ సమస్యలను పరిష్కరించుకొనుటకు మీరందరూ సంఘంగా ఏర్పడ్డారు కాబట్టి సంఘటితంగా పోరాడి సమస్యలు పరిష్కరించుటకు మేమందరం మీ వెంట ఉన్నామని, మీరందరూ మా వెంట ఉండి ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉందామని సంఘం సభ్యులు తెలిపారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్లో 17 శాతం మాత్రమే లబ్ది పొందే విధంగా ఏర్పాటు చేస్తున్నారనీ, మనకు 42 శాతం ఉండాలి కాబట్టి 42 శాతం ప్రత్యక్షంగా బీసీలు లబ్ధి పొందే విధంగా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం స్థానిక ఎన్నికల్లోను సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పిటిసి కార్పొరేటర్ మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ లు కూడా 42 శాతం రిజర్వేషన్ చేసి ఎన్నికలు వెంటనే నిర్వహించాలని హైకోర్టు డైరెక్షన్ ప్రకారం బీసీలకు న్యాయం చేయాలని కోరారు. మహిళలు పురుషులతో సమానం కాబట్టి అందరూ పోరాడండి పోరాడుతే ఈ ప్రజాస్వామ్యంలో మనకు న్యాయం జరుగుతుందనీ, సామాజిక న్యాయం మరియు రాజకీయ న్యాయం జరిగే వరకూ పోరాడుదామని పిలుపునిచ్చారు. తమ పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ మా వంతు కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేసి, బీసీల ఐక్యత కు పాటుపడతామనీ అధ్యక్షురాలు అనిత మరియు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో బి గంగ, ఆర్. లత, టీ. అంకమ్మ, జ్యోతి, ఎం పద్మ, పద్మాదేవి, జి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం దివ్యాంగుల సేవా ఫౌండేషన్ నిర్మల్ నూతన కమిటీ ఏర్పాటు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29 (నిజం చెపుతాం) మేము సైతం దివ్యాంగుల ఫౌండేషన్ నిర్మల్ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులుగా తేనుగొండ ముత్యం ఉపాధ్యక్షులుగా సిహెచ్ నరసయ్య ప్రధాన కార్యదర్శి కే భగవాన్ ప్రచార కార్యకర్త ఎస్ సత్యనారాయణ జాయింట్ సెక్రెటరీ ఎన్ చిన్నక్క క్యాషియర్ టీ భూమేష్ లోకేశ్వర్ మండల్ ఇంచార్జ్ గా బి సాయన్న ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్కే భాస్కర్ మామడ మండల్ ఇంచార్జ్ గంగాధర్ నియమించడం జరిగిందని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో తదితర గ్రామాల నుంచి దివ్యాంగులు పాల్గొన్నారు అని అధ్యక్షులు ఉపాధ్యక్షులు తెలిపారు



# లాసెట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం బోథ్ కే గర్వకారణం- బలరాం జాదవ్

ఇచ్చోడ 29,(నిజం చెపుతాం న్యూస్ టుడే) బోథ్ మండల కేంద్రానికి చెందిన రాజశేఖర్ గారి కూతురు రుతిక మొన్న వెలువడిన లాసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు ఈరోజు రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బోథ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమెను ఘనంగా సన్మానించారు. రుతిక రాష్ట్రస్థాయి లో మొదటి ర్యాంకు సాధించి మన బోథ్ ప్రాంతానికి పేరు తెచ్చినందుకు ఆమెకు అభినందనలు తెలియజేస్తూ కళాశాల విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఎంసెట్ మరియు నీట్ పరీక్షలలో ఉత్తీర్ణులై ఉన్నత స్థాయిలో ఎదగాలని రీతికను ఆదర్శంగా తీసుకొని కష్టపడితే అందరూ కూడా విజయం సాధిస్తారని విషయాన్ని



తెలుసుకోవాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ గౌడ్, నాందేవ్ సార్,అల్లం సాయి, అనిల్, మరియు అధ్యాపకుల బృందం పాల్గొన్నారు

# పి.ఎస్.ఆర్. యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందించిన తుంబురు దయాకర్ రెడ్డి

పాలేరు, జూన్ 29 ( నిజం చెపుతాం న్యూస్) 29/6/2026 ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం నందు గత పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో అనేక జట్లు పాల్గొన్నాయికాగా ఆదివారం జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ జట్లకు ట్రోఫీ లను అందజేశారు.మొదటి విజేత జట్టు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ 25000 ప్రైజ్ మనీని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అలాగే ద్వితీయ జట్టు కు సైదులు 15000 రూపాయలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లా రెడ్డి చేతుల మీదుగా అందజేశారఈ సందర్భంగా దయన్న మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుతాయని,మట్టిలో మాణిక్యాలు కూడా గ్రామ స్థాయి నుంచి పై స్థాయి కి వెళతాయని ఆకాంక్షించారు. గత పది రోజులుగా పి.ఎస్.ఆర్ యూత్ మరియు నిర్వాహకులని దయాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో



ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, ఏ ఏం సి డైరెక్టర్ పంతులు నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు నాగార్జునపు ప్రద్యుమ్న చారి, కొంపల్లి మహేష్, మద్ది కిషోర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గార్ల శేఖర్, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్, బత్తినీ, మహేష్, నవీన్, సతీష్ మరియు పి ఎస్ ఆర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ఆర్థిక చేయూత

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

**- ఆర్థిక భాధలతో డాక్టర్ చదువు మానేసే పరిస్థితిలో ఉన్న శ్రీదివ్య**



పాలేరు, జూన్ 29 నిజం చెపుతాం న్యూస్ )దంత వైద్య నిపుణురాలు చదువుకు పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని మాట ఇచ్చినఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. మంత్రి పొంగులేటి కార్యాలయం ఇంచార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా 40,000 నగదు అందజేత.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ నివాసి అయినా పిట్టంపల్లి శ్రీ దివ్య లక్ష్మి డాక్టర్ కావాలనే లక్ష్యం తో బాగా చదువుకుంది. అనుకున్నట్టుగానే తన లక్ష్య సాధనతో తను కలలు కన్న డాక్టర్ సీటును సంపాదించి హైదరాబాద్, ఘాట్ కేసర్ లోని పనేనియా ఇన్స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ లో దంత వైద్య విభాగంలో సీట్ వచ్చింది. దంత వైద్య నిపుణురాలుగా విద్యానభ్యసిస్తున్న శ్రీ దివ్యకు తల్లి ఇటీవలే మరణించింది, తండ్రి రాపిడో నడుపుతూ కూతురిని ఎలాగైనా డాక్టర్ చేయాలనీ కష్టపడుతున్నారు. తనకు ఉన్నా ఒక అన్న, శ్రీ దివ్య ట్యూషన్ చెబుతూ బి డీ ఎస్ సెకండ్ ఇయర్ వరకు కష్ట పడి చదువు చదివించారు. ప్రస్తుతం శ్రీ దివ్య మూడవ సంవత్సరం వైద్య విద్యకు ఖర్చులు బాగా అవటం వలన చదువు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆమె చదువు పూర్తి అయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటాను అంటూ, ప్రతీ సంవత్సరం అయ్యే రూ. 80,000/- వేల రూపాయలను తాను కాలేజీ కి కడతాను అని మాట ఇచ్చారు. చదువు తరువాత ఉండే ఇంటర్నషిప్ కోసం అయ్యే ఖర్చు కూడా తానే బరిస్తాను అని చెప్పారు. చెప్పటమే కాకుండా ఈ రోజు శ్రీ దివ్య కు తక్షణ సహాయం గా రూ. 40,000 /- వేల రూపాయలు నగదును మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆమెకు అందజేశారు.అర్ధంతరంగా చదువు మానేసే వైద్య విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పించిన భూక్యా సురేష్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అభినందించారు.ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ సహాయం అందించే గుణం ఉన్నా సురేష్ నాయక్ కు పలువురు అభినందనలు తెలుపుతూన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, పి ర్ టీ యూ తెలంగాణ ఖమ్మం, భద్రాద్రి డిస్ట్రిక్ట్,ఇంచార్జి లు కొమ్మినేని అనిల్ కుమార్, జావేద్,చేతన ఫౌండేషన్ ముత్తినేని సురేష్, సంగయ్య, శేషి రెడ్డి, నాగయ్య, అబ్దుల్,కృష్ణ, వెంకటేష్, వెంకటరమణ, నవీన్, మరియు మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో భవిష్యత్తులో మాదిగల రాజకీయ పాత్ర కీలకం కావడం ఖాయం

**- వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్**



పాలేరు, జూన్ 29 ( నిజం చెపుతాం న్యూస్) భారతదేశంలో రానున్న కాలంలో మాదిగల రాజకీయ పాత్ర సామాజిక ఉద్యమాల విజయ సారథి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కీలకంగా నిలవటం ఖాయమని ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు. వరంగల్ పట్టణ కేంద్రంలోని చింత మాదిగ, బస్తీలో చింతబస్తీ మాదిగల మహాసభ మండల ఇంచార్జ్ గంగారపు మల్లన్న మాదిగ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు ఈ దేశంలో మహా శక్తివంతులని అదేవిధంగా మాదిగలను అంటరాని వాళ్ళగా, ముట్టరాని వాళ్ళగా చిత్రీకరించిన ఈ భారతీయ కుల సమాజంలో అనేకమంది మహానుభావులు ఆనాటి జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు అనేక పోరాటాలు చేసి సమాజంలోనే సమస్త వర్గాల ప్రజలకు విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో సరైన ప్రాతినిధ్యాన్ని కల్పించినటువంటి మహానుభావుల ఆశయ సాధనలో భాగంగానే ఆదివారం రోజున మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు సాధించి ఆనాడు మాదిగ డప్పు కొట్టి చెప్పుకొట్టి సమాజానికి ఎట్లా అయితే సేవ చేసినడొ ఈనాడు ప్రధానంగా మందకృష్ణ మాదిగ రూపంలో ఈనాటి సమాజానికి అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి సమాజానికి ఆ ఫలితాలు అందించిన ఘన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించిన అలుపెరగని పోరాటాలు నిర్వహించిన ఫలితంగానే అవి సాధ్యమైనయని స్పష్టం చేసినారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి జులై ఏడో తేదీ నాటికి 31 సంవత్సరాలు నిండితున్న శుభ సందర్భంలో ఒకపక్క ఎస్సీ వర్గీకరణ సాధనను సాధించుకొని మరోపక్క సాధించిన విజయాలకు సముచిత స్థానం కల్పిస్తూ భారతదేశంలోనే అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డును మందకృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వంవర్తింపజేయటం ఈ 31 సంవత్సరాల విజయోత్సవ వేడుకలను కలగలుపు కొని జిల్లావ్యాప్తంగా ప్రతి పల్లెలో ప్రతి బస్తీలో మాదిగ దండోరా విజయ పతాకాలను ఈ విజయాలను మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన విజయ వీరులుగా దండోరా పథకాలను సగౌరవంగా ఎగురవేయాలని ఆనందరావు మాదిగ పిలుపునిచ్చినారు. ఈ మహాసభలో ఎం ఎస్ పి వరంగల్ మండల మండల ఇంచార్జ్ కల్లేపల్లి రమేష్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు శ్రేయోభిలాషులు ఉద్యమ తొలితరం మాదిగ ముద్దుబిడ్డలు యాదగిరి ప్రసాద్ మాదిగ, లింగాల ఇమ్మానుయేల్ మాదిగ, గద్దల రవికుమార్ మాదిగ, కన్నెబోయిన ప్రమోద్ మాదిగ, తాండ్ర కిరణ్ మాదిగ, చింత శంకర్ మాదిగ, చింతా రాజకుమార్ మాదిగ, పోలేపాక రాజు మాదిగ, పోలెపాక క్రాంతి కుమార్ మాదిగ, దాట్ల ప్రశాంత్ మాదిగ, పోలెపాక సంపత్ మాదిగ, శ్రావణ్ మాదిగ, సెలవేరు దేవా మాదిగ, చింత భవిత మాదిగ, చింత అనిత మాదిగ, చింత స్వర్ణ మాదిగ, వైరుపాక సుజాత మాదిగ, దౌడు కాంత మాదిగ, చింత మల్లికాంబ మాదిగ, దౌడు వజ్రమ్మ మాదిగ, చింత చందన మాదిగ, చింత సుభద్ర మాదిగ, సబితా మాదిగ, దౌడ్ సిరీష మాదిగ, పోలెపాక భాగ్యమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బీటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవం

పాలేరు, జూన్ 29 ( నిజం చెపుతాం న్యూస్ ఆదివారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా మూడు కోట్ల 15 లక్షల నిధులతో మంజూరైన కాకరవాయి గ్రామం నుండి వయా ఇసుక వాగు డొంక ద్వారా పీక్యాతండకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ చావా రామకృష్ణ , మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తుల రవికుమార్ మరియు కాకరవాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , ఆ ప్రాంత రైతాంగం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స

**- ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే.**

భద్రాచలం జూన్ 29 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కునవరం రోడ్ మారుతి నర్సింగ్ కాలేజీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్ -వికాసా తరంగణి భద్రాచలం,లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం,లైన్స్ క్లబ్ జటాయువు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యు ఎస్ ఎ వారి సహకారంతోఎం.ఎన్.జేక్యాన్సర్ హాస్పిటల్, పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి బృందంతో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ,చికిత్స ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలను నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉచితంగా వైద్య సేవలు అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు






తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మనం మారగలం - మనమే మార్చగలం

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

బోనకల్ జూన్ 29. నిజం చెపుతాం:ప్రపంచంలో మార్పు కు మనిషే కారణమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం చొప్పకట్లపాలెంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంప్రూవ్ యువర్ డే అనే క్లాస్ బోధించారు. సభకు బోయినపల్లి శ్రీజ, షేక్ సాజిదా, షేక్ సమీరా లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ మనం మారగలం మనమే మార్చగలం అని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఐదు ఏరియాల్లో అప్డేట్ కావాలని తెలిపారు. వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా, ప్రకృతి పరంగా మంచిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ప్రపంచంలో అన్నింటికన్నా గొప్ప ఆశయం ప్రకృతిని, ప్రజలను కాపాడేందుకు ప్రయత్నం చేయడమేనన్నారు. ప్రకృతిని, పర్యావరణానికి హాని చేసే, ప్రజల మధ్య ఐక్యతకు చిచ్చు పెట్టే వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు సమైక్యంగా వీటిని ఎదుర్కోవాలన్నారు. యువత రాజకీయాలను అవగాహన పెంచుకుని మంచి రాజకీయాలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కుటుంబ విలువలను కాపాడుకోకపోతే భవిష్యత్తులో కుటుంబం ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకోకపోతే




మానవాళి అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతుందున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన 100 మంది పాల్గొన్నారు. బోయినపల్లి అంజయ్య, బోయినపల్లి సురేష్, రచ్చా మధు సూదన్ రావు, కొండేటి అప్పారావు , కొండేటి ప్రవీణ్, కిలారు సురేష్, బోయినపల్లి పున్నయ్య, బొప్పాల అజెయ్ కుమార్, తన్నీరు పుల్లారావు, నంజాల నిరంజన్ రావు, ఖమ్మం మైత్రి డెవలపర్స్ అధినేత శెట్టి శ్రీనివాస్, కుక్కల కోటేశ్వరరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, కందికొండ శ్రీనివాస్, బంధం శ్రీనివాసరావు, కనగాల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగా సీతారాములుకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి...

**- మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం**

భద్రాచలం జూన్ 29 (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు ను ఘనంగా సన్మానించిన యాదవ సంఘ నాయకులుటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగా సీతారాములు ను సుజాతనగర్ లోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షులు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాగా సీతారాములును శాలువాతో సత్కరించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం నాగా సీతారాములు చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఇస్తే యాదవ సామాజిక వర్గానికి సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నర్సింహరావు, మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోషయ్య, ఖమ్మం యాదవ సంఘ పెద్దలు కోడి లింగయ్య, జడ మల్లేష్, చిత్తారు ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యాన్ని ఉచితంగా అందివ్వాలి

**- బి.రాజు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

భద్రాచలం జూన్ 29 ( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు డిమాండ్ చేశారు.స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.ప్రజలు తమ సంపాదనలో సుమారు 70శాతం పైబడి విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని, అందువలన ఆర్థికంగా ఎదగలేక,పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, తమ ఆదాయ వనరులను బట్టి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ఎంచుకుంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రభుత్వ అధీనంలో అందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను నియంత్రించకుండా, నిర్మూలించకుండా విద్యారంగాన్ని బాగు చేస్తామని పాలకులు తెలపడం ప్రజలను వహించడమే అవుతుందని అన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణ్యంగా ఉపాధ్యాయుల నియామకాలు, సౌకర్యాల కల్పన ప్రభుత్వాలు అందించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 15న నియమింపబడిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల జీతముల చెల్లింపులపై సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. అధికారంలోకి రావడానికి ప్రస్తుత పాలకులు ఉద్యోగులకు తన




ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పెండింగ్ బిల్లులను, నాలుగు డిఏలను తక్షణం చెల్లించాలని, నూతన వేతన స్కేళ్ళు అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, నగదు రహిత చికిత్సలు ఉద్యోగులకు అందించాలని, జీవో 317 అమలు వలన నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మూతబడిన 6 వేల పాఠశాలలను తెరిపించాలని, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమ్మె చేసిన సమగ్ర శిక్ష, ఉద్యోగుల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన సిఆర్టి ల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అనుసరించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.రామాచారి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు,టి.సత్తిబాబు, జి.గంగరాజు లు పాల్గొన్నారు.

# చినుకు పడితే నడవలేని పరిస్థితి....






**- ఇది మణుగూరు మున్సిపాలిటీ తీరు..**
**- బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గుర్రం సృజన్..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు జూన్ 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు టౌన్ నాయుడుకుంట సి సి అమ్మాయ్ రోడ్డు కొరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ విప్ %డ% ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యర్యంలో నిదులు మంజూరు చేస్తే ఇంతవరకు దిక్కే లేదు, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను ఎందుకు వెన్నకు పంపిందో ప్రజలకు తెలియచేయాలి ఈ చిన్న చితక వర్షాలకు రోడ్డు పరిస్థితి ఇలా అద్వానంగా తయారైతే రాబోయే రోజులలో వాహనదారుల పరిస్థితి ఏంటి, కాలినడక నడిచే వారి పరిస్థితి ఏంటి.. మరి ద్విచక్ర వాహనాలైతే క్రిందపడి కాలు చేతులు విరిగే పరిస్థితి నెలకొంది, ఆటోలు సార్ల పరిస్థితి ఏంటి మున్సిపాలిటీ అధికారులు కల్లుండి కాబోదుల్లా చూస్తున్నారా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మణుగూరు పూల మార్కెట్ సెంటర్ నుంచి పీకే వన్ సెంటర్ వరకు నూతన రోడ్లు వేయించాలి లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయుడు కుంట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేస్తామని మణుగూరు టౌన్ యూత్ ప్రెసిడెంట్ గుర్రం సృజన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులుజక్కం రంజిత్,రెబల్ బాజీ, తురక వెంకటేష్, కోటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# మోటాపురం - జీళ్ళ చెరువు బీటి రోడ్డుకు లింకు రోడ్లు పనులు పరిశీలన






పాలేరు, జూన్ 29 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో "మాట తప్పని మడిమ తిప్పని" అనే నినాదంతో కొనసాగుతున్న పరిపాలనలో మన రాష్ట్రంలో గల గ్రామాలలో ప్రజల యొక్క అవసరాల నిమిత్తం రోడ్లు, బీటి రోడ్లు నిర్మాణం చేపడుతున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో మోటాపురం - జీళ్ళ చెరువు బీటీ రోడ్డు కు లింకు రోడ్డు పనుల నిమిత్తం మన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో వారి ఆధ్వర్యంలో సుమారు రూ. నాలుగు కోట్ల నలభై లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివారం మోటాపురం గ్రామం లో 4 కోట్ల 40 లక్షలతో మంజూరు అయినా మోటపురం-జీళ్ల చెరువు బీటీ రోడ్డు కు లింక్ రోడ్డు,పనులను పరిశీలించిన రోడ్డు కాంట్రాక్టర్ చావా శివరామ కృష్ణా గారితో పాటు,గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, లిఫ్ట్ చైర్మన్ చావా కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, భుక్య లక్ష్మణ, గుగులోత్ చంటి, బెల్లం కృష్ణమూర్తి, గుగులోత్ సాహిత్, భూక్యా నెహ్రూ, టీడీపీ భాగం మురళీ, చావా వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం రైతుల న్యాయం కోసం చలో పూసగూడెం

**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాలకు మేరకు**
**- బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు రుద్ర వెంకట్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు జూన్ 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక నియోజకవర్గ మాజీ ఏమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు "చలో పుసుగూడెం"ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతులను మోసం చేస్తోంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి, రైతుల నిండా నమ్మక ద్రోహం చేసింది. ప్రత్యేకంగా, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీళ్లు అందేలా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇది తీవ్రంగా నిరాశ కలిగించే విషయం.నీళ్ల కోసం, రైతుల న్యాయం కోసం, చలో పూసుగూడెం కార్యక్రమాన్ని ఉద్యమ పరిణామంలో భాగంగా నిర్వహిస్తున్నాం. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీళ్లు అందే వరకు మేము పోరాటం ఆపం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీరు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు నీరు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు



నిరసనగా "చలో పుసుగూడెం" కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు.ఈ ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైనది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును పనికి పెట్టకుండా, రైతులకు నీరు ఇవ్వకుండా, జిల్లాను నిర్లక్ష్యం చేస్తున్నది. ఈ విధమైన అన్యాయానికి వ్యతిరేకంగా అందరూ ఒకటై పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో, జిల్లా యువజన నాయకులు 30-06-2025 నాడు పుసుగూడెం చేరి పెద్ద ఎత్తున "చలో పుసుగూడెం" కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరుతున్నాను.

# మన్ కీ బాత్,,, మోడీ 11 సంవత్సరాల పాలన పై రివ్యూ ఏర్పాటు చేసిన డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీందర్,





**- ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి**
**- కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రతి ఒక్కరి కి అందేలా చూడాలి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి,**

– బిజెపిలో చేరిన యువత కండువా కప్పి ఆహ్వానించిన డాక్టర్ శిల్పా రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల జూన్ 29 (నిజం చెపుతాం) ఆదివారం ఉదయం 10:30 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఉప్పల్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు మరినేని ఫణింద్ర నేతృత్వంలో ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన వీడియో ప్రదర్శిస్తూ ప్రజలకి కేంద్ర ప్రభుత్వ పథకాలు ను రివ్యూ ద్వారా తెలియజేయడం జరిగింది అనంతరం మన్ కి బాత్ లైవ్ ప్రోగ్రాం వీక్షించడం జరిగింది తదుపరి ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ ఆధ్వర్యంలో కుమ్మరి బస్తి మహంకాళి బస్తీ చాకలిబస్తీ యువకులను శిల్పా రెడ్డి ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి 1980లో గాంధీ బొమ్మ దగ్గర భారతీయ జనతా పార్టీని కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్లో ఏర్పాటు చేయడం జరిగిందని మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనను ప్రజలకు తెలియజేసే విధంగా గాంధీ బొమ్మ దగ్గర ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం బలపరిచే విధంగా ఇంకా ముందు ముందు యువకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతారని అలాగే ఉప్పల్ బిజెపి ఎల్లవేళలా ప్రజలకి అండగా నిలుస్తుందని ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేస్తారని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు రానున్న రోజుల్లో ఉప్పల్ డివిజన్ మరింత బలోపేతంగా చేస్తామని అన్నారు చివరగా మహిళా మార్చ అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ యువత ఉత్సాహంగా భారతీయ జనతా పార్టీ ముందడుగు వేయడానికి సహకరించాలని ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని యువత ముద్దడుగు వేస్తే ఉప్పల్ గడ్డ బిజెపి అడ్డగా మారుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శామీర్పేట ధర్మారెడ్డి బలవంత చారి చోలేటి బ్రహ్మాచారి రామోజీ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ శ్రీధర్ గుప్తా డివిజన్ కోశాధికారి దువ్వాళ రమేష్ డివిజన్ ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్, నామ అనిత ప్రధాన కార్యదర్శి నామ శ్రవణ్ సీనియర్ నాయకులు గౌరిగ వెంకటేష్ , ఆడెపు రమేష్ పునీందర్ అంజి రెడ్డి మద్దెల పద్మ గౌరిగి శ్రీనివాస్ మేకల దయా సాగర్ రెడ్డి , కట్ట కృష్ణారెడ్డి , విజయ్, స్వామి గౌడ్, వెంకట్, రాహుల్ భాగ్యరాజ్ రాజు చారి బర్ల మహేష్ ఉదయ్ చారి మహేష్ గౌడ్ శైలజ వాణి లలిత తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం,

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూన్ 29 (నిజం చెబుతాం) సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులిగిరి భార్గవి ₹42 వేలు,పళ్ళ రచన ₹50 వేలు మామిళ్ళ అనిల్ యాదవ్ ₹60 వేలుసుగుణమ్మ ₹60 వేలు మంగమ్మ ₹55 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫిక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, ప్రనిల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ విద్యార్థినికి ల్యాప్ టాప్ నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 29 ( నిజం చెపుతాం ) చిలుక నగర్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త రేణుక ముదిరాజ్ కూతురు సంధ్య సాంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతుంది. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంధ్య కి ల్యాప్ టాప్ నీ వారి నివాసానికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన స్వంత నిధులతో పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న గుడి మధుసూధన్ ని అందరూ స్ఫూర్తిగా తీసుకుని సేవ కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం

**- ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ జూన్ 29 (నిజం చెపుతాం) ఉప్పల్ లో బోనాల సందడి మొదలైంది. ఆదివారం పోచమ్మకు కుమ్మరులు తొలి బోనం చేశారు.కుమ్మరుల తొలి బోనం కు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కుమ్మరి పెద్దలతో కలిసి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ గుమిడెల్లి యాదయ్య,గుమిడెల్లి మల్లేష్ భాస్కర్ బుల్లెట్ కృష్ణ, గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్, పొట్లూరి కృష్ణ,పొట్లూరి వెంకటేష్, పొట్లూరి శ్రీనివాస్,మహేష్,సదాసాయి భిక్షపతి,గుమిడేలి శ్రీనివాస్,గుమిడెల్లి అశోక్,నర్సింహ,మశెట్టి రాఘవేంద్ర సాయి,రవి, పొట్లూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# గుల్ మెహర్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 29 (నిజం చెపుతాం) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ గార్డెన్స్ లో నూతనంగా ఎన్నికైన కమిటీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ని సన్మానించి, అనంతరం నూతన కమిటీని పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గుల్ మోహర్ గార్డెన్స్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు, తన దృష్టికి తేచ్చిన పలు వినతులను ఓపెన్ జిమ్, బొర్వెల్, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు, చెట్ల కొమ్మలను తొలగింపు వంటి సమస్యలు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మారుతి, ప్రధాన కార్యదర్శి శశికిరణ్, సాయిచంద్, ప్రవీణ్, రూపేష్, విజయశ్రీ, గాయత్రి, రమ్య తదితరులు పాల్గొన్నారు

# సుభాష్ నగర్ కాలనీలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 29 (నిజం చెపుతాం) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీలో 30.50 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుభాష్ నగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గా ఎన్నికై 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 100 కొబ్బరి కాయలు కొట్టి తన మొక్కులు తీర్చుకున్నా బండారి లక్ష్మారెడ్డి . ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయిలు, గంగాధర్, తిరుమలయ్య, బలనర్సింహ, పోచయ్య, కృష్ణ, శంకర్, మల్లేష్, ప్రభు, నరేష్, భాను, లలిత, భాగ్య, మీరభాయ్, లక్ష్మీ, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# భగత్ సింగ్ నగర్ కాలనీ గుడిసె వాసులకు పట్టాలు వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాం,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 29 (నిజం చెబుతాం)భగత్ సింగ్ నగర్ గుడిసె వాసులకు పక్కా ఇల్లు నిర్మించేంతవరకు పోరాటం కొనసాగిస్తాం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్ బోస్,భగత్ సింగ్ నగర్ కాలనీలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు, కోర్టు ఇచ్చిన నోటీసులకు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండలం కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్ బోస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు హాజరవడం జరిగినది. స్వాతంత్ర సమరయోధురాలు తొలి దశ తెలంగాణ సాయుధ పోరాట వీరనారి సుగుణమ్మ మరణానికి తీరని లోటు అని వారి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు తప్పించడం జరిగినది. జనరల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి వారు ఇరువురు మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం గుడిసెలు వేయడం జరిగినది. గత 20 సంవత్సరాల నుంచి పేద ప్రజలు ఇక్కడే నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. గతంలో ఈ భూమి మీద కోర్టులో అనేక న్యాయ పోరాటాలు చేసి ఈ భూమి పేదలు నివాసం ఉంటున్నారని అప్పుడు వేసిన కోర్టులో కేసు కొట్టి వేయడం జరిగినది. మరల కొంతమంది భూముల ధరలు పెరగడంతో కొంతమంది దురుద్దేశంతో పేద ప్రజలను ఇక్కడి నుంచి ఎలాగైనా తీసేయాలని దురుద్దేశంతో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కూడా వాటిపై కోర్టు నుంచి నోటీసులు ఇవ్వడం జరిగినది. ఈ భూమిపై గత 20 సంవత్సరాల నుంచి పేద ప్రజలు జీవనం సాగిస్తున్నారు. కావున ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే గుర్తించి ఇప్పటివరకు వచ్చిన పట్టాలను మరియు కొంత మంది పేదవాళ్లకు పట్టాలు రాని వాళ్లకు కూడా పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వారికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్వాతంత్ర సమరయోధురాలు తొలిదశ తెలంగాణ సాయుధ పోరాట వీరనారి కామ్రేడ్ సుగుణమ్మ గారి మరణం పార్టీకి తీరని లోటు అని వారి పోరాటాల నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి యొక్క ఆశయాలను కొనసాగించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, జె లక్ష్మి, ధర్మేందర్, నిమ్మల నరసింహ, మండలం పార్టీ సీనియర్ నాయకులు విబి బాలరాజ్, మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు సిహెచ్ మాధవి, కే ప్రమీల, బాపరాజు, భూతం ఐలయ్య, కే మహాలక్ష్మి, నర్సమ్మ, ఎండి అన్వర్, ఘట్కేసర్ మండల్ సిపిఐ పార్టీ నాయకులు జై చందర్, భగత్ సింగ్ నగర్ వాసులు జి నాగరాజు, ఇస్తారు, సోమరాజు, ఉపేందర్, మహేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అడ్మిషన్ల వెల్లువ

**- డిగ్రీలో చేరబోయే విద్యార్థులకు నేడు అవగాహనా కార్యక్రమం,**
**- దోస్త్ మూడవ దశలో డిగ్రీ కళాశాలలో సీట్ పొందిన వారు జూలై 1 లోపు కళాశాలని సందర్శించాలి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూన్ 29 (నిజం చెబుతాం) ఉప్పల్ ప్రభుత్వ కళాశాలకు దోస్త్ ద్వారా జరుగుతున్న డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియలో విద్యార్థులనుండి దరఖాస్తులు వెల్లువెత్తాయి. దోస్త్ మూడవ దశలో 100% సీట్ల కేటాయింపు పొందిన 04 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటిగా రాష్ట్ర స్థాయిలో నిలిచింది. దోస్త్ మూడవ దశలో అనుమతించబడిన సీట్లకు అన్నింటికి 100% దరఖాస్తులు సాధించడం జరిగిందని తెలుపుతూ ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో సీట్లు కేటాయించడిన విద్యార్థులంతా జూలై 01 లోపు కళాశాల కార్యాలయంలో తమ సర్టిఫికేట్ ల జీరాక్స్ లు, మరియు ఇంటర్ టిసి ఒరిజినల్ ఇవ్వాల్సి ఉంటుందని అడ్మిషన్ల దోస్త్ సమన్వయకర్త జె. విశ్వనాథ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనేకమంది విద్యార్థులు కళాశాలలో చేరాలని కోరుకున్నా అందరికీ అవకాశం కల్పించలేక పోయామని అలాంటి విద్యార్థులంతా మరోసారి కళాశాలని సందర్శిస్తే సరైన మార్గనిర్దేశనం చేస్తామని వారు తెలియజేశారు. ఈ విద్యాసంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరబోయే విద్యార్థులందరి కోసం తెలంగాణా ఉన్నత విద్యామండలి టీశాట్ భాగస్వామ్యంతో యూట్యూబ్ లైవ్ వేదికగా సోమవారం ఉదయం 11 గంటలకు ఒక అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసిందని వారు తెలియజేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు దీనిలో పాల్గొని, తమ భవిష్యత్ ప్రణాళికను గూర్చి 040-23540326/726 ద్వారా సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అన్న బాలకృష్ణను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 29 (నిజం చెపుతాం)ఉప్పల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్య బాలకృష్ణ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు, అన్య బాలకృష్ణ జన్మదిన సందర్భంగా తిరుపతి వెళ్లి దేవుని దర్శనం చేసుకుని తిరిగి వచ్చి తిరుపతి లడ్డు ప్రసాదాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అందించి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆశీస్సులు అందుకున్నారు

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తూ.. ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జూన్29,(నిజం చెపుతాం): గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవడానికి ఉదయాన్నే గ్రామాలలో పర్యటిస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.మునుగోడు నియోజకవర్గం లో నూతనంగా ఏర్పడ్డ గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో అన్ని వీధులు కలియతిరిగారు.ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లులు రాని అర్హులైన నిరుపేదలకు రెండవ జాబితాలో ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.ప్రభుత్వం తరపున ఇచ్చే ఐదు లక్షలతో పాటు ఇల్లు పూర్తి అవ్వడానికి మిగిలిన ఆర్థిక సాయం చేసి ఇంటిని నిలబెడతానని అన్నారు.వీధుల గుండా తిరుగుతున్న సందర్భంలో కరెంటు లూజు లైన్స్,గృహాల మీదుగా వెళ్తున్న 11 కేవి కరెంటు లైన్ లను వెంటనే తొలగించాలని విద్యుత్ ఏఈ ని ఆదేశించారు.అంతంపేట నుండి దేవు లతండా,రాజ్యతండా,కు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించారు.అంతంపేట నుండి నామాపురం గ్రామానికి వెళ్లే రోడ్డును పరిశీలించారు.అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాజకీయాలకు పార్టీలకు తావు లేదన్నారు.జనంలో ఏ సమస్య ఉన్న పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులకు ఉంటుందని,నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసే వాళ్లే సర్పంచులుగా ఎంపీటీసీలుగా పోటీ చేయాలని,ప్రజలు కూడా అటువంటి వాళ్ళని గెలిపించుకోవాలని సూచించారు.కొడుకుల బాగు కోసం తనకున్న ఎకరం పొలాన్ని అమ్మి ఇచ్చి ఏమీ లేకుండా



ఉన్న స్థితిలో తన కొడుకులు చూసుకుంటలేరన్న సోమలింగమ్మ ఆవేదన ను గడపలో కూర్చుని సావధానంగా విన్నారు రాజ్ గోపాల్ రెడ్డి.వెంటనే కొడుకుకు ఫోన్ చేసి మీ అమ్మని బాగా చూసుకోవాలన్నారు.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,తో పాటు గట్టుపల్ మండల అధికారులు,గట్టుప్పల్ మండలం ముఖ్య నాయకులు,అంతంపేట గ్రామ ముఖ్య నాయకులు,ప్రజలు,పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు ప్రోత్సాహంగా ప్రోత్సాహకంగా దుస్తుల పంపిణీ

చందుర్తి జూన్ 29(నిజం న్యూస్): చందుర్తి మండలం లోని ముడపల్లి గ్రామలోని క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమరాజ్ కనకరాజు యువత క్రీడల్లో రాణించాలని ఖాళీ సమయాలలో ఎవరికి నచ్చిన క్రీడలో వారు సమయం కేటాయించాలని రానున్న రోజుల్లో చందుర్తి మండలం నుండి రాష్ట్రస్థాయిలో మంచి క్రీడాకారులు కావాలని కోరడం జరిగింది. ఈ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుంటూ యువత మత్తుకు మందుకు బానిస కాకుండా వారి విలువైన టైమును క్రీడల పైన చూపెడితే బాగుంటుందని తెలపడం జరిగింది. అలాగే గౌరవ ఎమ్మెల్యే ఆది శీనన్న ఆధ్వర్యంలో 20వ తారీకు రోజున రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మూడపల్లిలోని క్రీడా మైదానాన్ని పరిశీలించి సంవత్సరంలోపు క్రీడాకారులకు



అందుబాటులోకి తీసుకొస్తామని తెలపడం జరిగింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సిద్ధం కావాలి...

**- ఏదుల బిఆర్ఎస్ మండల కమిటీ**

ఏదుల మండలం రిపోర్టర్ 29 (నిజం చెపుతాం)మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం ఏదుల మండలంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గల్లి గల్లి ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ టిఆర్ఎస్ స్థానాలు వచ్చే విధంగా కార్యకర్తలందరూ పనిచేయాలని మండల్ నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఏదుల గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ మీకు గులాబీ శ్రేణులు అండగా ఉంటారు అని భరోసానిస్తూ ఈసారి స్థానిక సంస్థల్లో సత్తా చాటే విధంగా మనందరం పనిచేయాలని గులాబీ కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా కార్యకర్తలతో కలిసి అనంతపురం గ్రామంలో పర్యటించి స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల



నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కృపాకర్ రెడ్డి, అబ్దుల్లా యాదవ్ రాజు రెడ్డి, బాల్రెడ్డి,శంకర్ రెడ్డి, ఆంజనేయులు, జమ్మి శేషయ్య, మహమ్మద్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి





**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 29 (నిజం చెపుతాం)విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని ఎంవిఎస్ కళాశాల రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన గీతం ఉన్నత పాఠశాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్ నగర్ అన్నింట్లో మొదటి స్థానంలో ఉంచాలన్నదే తన సంకల్పం అని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ అభివృద్ధికి మహబూబ్ నగర్ లోని విద్యావంతులు, ఉద్యోగులు, వ్యాపార వేత్తలు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్, అంజద్ పాఠశాల కరస్పాండెంట్ సుధారాణి, డైరెక్టర్లు అనిల్, క్రిష్ణ , రిషి కళాశాల డైరెక్టర్ చంద్రకళ వెంకటయ్య, ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కడుపులో నొప్పిగా ఉంటే అజీర్తి సమస్యనుకుని ఆసుపత్రికి

దుపునొప్పిగా ఉందని ఆస్పత్రికి వెళ్లిన ఓ మహిళ గంట వ్యవధిలోనే ఓ బిడ్డకు జన్మనిచ్చిన ఆశ్చర్యకరమైన ఘటన చైనాలో వెలుగుచూసింది. తాను గర్భవతినన్న విషయమే తెలియకపోవడంతో, ఈ పరిణామం చూసి ఆమె పూర్తిగా నివ్వెరపోయింది. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు.

# దేవరకద్ర నియోజకవర్గానికి కోర్టు మంజూరు

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 29 (నిజం చెపుతాం)దేవరకద్ర నియోజకవర్గం ఏర్పడి 16 సంవత్సరాలు గడుస్తున్న ఈ ప్రాంత ప్రజలు వివిధ కేసుల నిమిత్తం మహబూబ్ నగర్ కోర్ట్ చుట్టూ తిరుగుతుండడంతో, ప్రజల అభీష్టం మేరకు గత ఎన్నికల్లో హామీ ఇచ్చి, గెలిచిన వెంటనే కోర్టు ఏర్పాటుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నిరంతరం ప్రయత్నిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కోర్టు మంజూరు చేయాలని పలుమార్లు కోరడంతో, ముఖ్యమంత్రి స్పందించి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ మంజూరు చేశారు, ఈ సందర్భంగా నేడు కోర్టు ఏర్పాటుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.

# ఉచిత వైద్య సేవలు పేద ప్రజలు ఉపయోగించుకోవాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 29 (నిజం చెపుతాం)షరీఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు అందించే ఉచిత వైద్య సేవలను పేద ప్రజలు ఉపయోగించుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ పట్టణం లోని పాత డి యం హెచ్ ఓ కార్యాలయం దగ్గర షరీఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నూతనంగా ఏర్పాటు చేసిన యుబిఓ హెల్త్ కేర్ సెంటర్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యం ఈ కాలంలో ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, కాని ఈ సంస్థ వారు సేవాభావంతో పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలతో పాటు మెడికల్ పరీక్షలు, మందులు ఉచితంగా అందించడం గొప్ప విషయం అని , ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి



పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,అజ్మత్ అలి, మాజీ కౌన్సిలర్ మోయిన్ అలి, మోసిన్, ప్రశాంత్, ముస్తాఖ్ , అంజద్,ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, డాక్టర్ సామ్యూల్ షరీఫ్ ఎడ్యుకేషనల్ సంస్థ ప్రతినిధులు జాకీర్, వైద్యులు డాక్టర్ ఇంతియాజ్, నాయకులు తఖి, లీడర్ రఘు, జహీర్ , అక్బర్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావంతో వైద్యాన్ని అందించాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 29 (నిజం చెపుతాం)ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవాభావంతో నాణ్యమైన వైద్యం అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని శెట్టి కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మారుతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని, ఇక మహబూబ్ నగర్ ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు



నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, నాయకులు శాంతన్న యాదవ్,ఎం.ప్రవీణ్ కుమార్ , పులిజాల రవికిరణ్, ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, డాక్టర్ సామ్యూల్, మారుతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించాలి

**- సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చి పార్టీ విధేయులకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**- అన్ని వర్గాలను కలుపుకొని మండల కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తా**
**- ముప్పూరి సురేష్ కాంగ్రెస్ నాయకులు**



పెద్దమందడి మండలం రిపోర్టర్ జూన్ 29 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించాలని మనగిల్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పూరి సురేష్ అన్నారు. శనివారం పెద్దమందడిలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... చాలాకాలంగా ఒకే పార్టీలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్నానని సురేష్ తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికలలో ఎంతో కష్టపడి పని చేసి క్రియాశీలకంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. అవకాశాలు వచ్చిన పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కొనసాగానని, పార్టీ పిలుపుమేరకు గతంలో మనగిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశానని తెలిపారు. ఒకే పార్టీలో ఉండి పార్టీ కోసం కష్టపడ్డ తనకు పార్టీ గుర్తించి పెద్దమందడి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతున్నాను.కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన జోడో యాత్ర, పార్టీ సభలకు, సమావేశాలకు అనేక కార్యక్రమాలకు జన సమీకరణ చేసి, పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీలో క్రియాశీలంగా పాత్ర పోషిస్తున్నానని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు గౌరవం గుర్తింపు ప్రత్యేకత ఉందన్నారు.మాదిగ సామాజిక వర్గమైన నాకు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దమందడి మండలం లోని అన్ని ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కష్టపడ్డ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు దక్కుతుందని నమ్ముతూ.. పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తానని, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నానని సురేష్ తెలిపారు.

# యువతకు అండగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాసు యాదవ్

ఏటూరు నాగారం జూన్ 29,(నిజం చెపుతాం) ఏటూరునాగారం మండలం రోయ్యూరు శంకరాజు పల్లి గ్రామాల యువత కు క్రికెట్ బ్యాట్స్ అందించిన వసంత శ్రీనివాస్ యాదవ మాట్లాడుతూ యువత ఎటువంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆదర్శప్రాయంగా నిలువాలని మరియు వారి భవిష్యత్తుకు పూలబాటను ఏర్పార్చుకొని గ్రామానికి మండలానికి క్రిడల్లో మంచి పేరు తీసుకోని రావాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.లి ఈ కార్యక్రమంలో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోడు చేసినా పట్టింపేదీ..?



ఏటూరునాగారం, జూన్ 29,(నిజం చెపుతాం):ఏటూరునాగారం అటవీశాఖ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే పోడు జరిగింది. సుమారు రెండెకరాల విస్తీర్ణం ఉంటుందని అంచనా. అంతటితో ఆగకుండా ఏకంగా డోజర్తో రాత్రి సమయంలో భూమి చదును చేసి గట్లు పెట్టి పొలంగా మార్చారు. ఇక సాగు చేయడమే తరువాయి అన్నట్లు ఉంది. చెట్లు తొలగించడం.. నేలను చదును చేయడం.. గట్లు పెట్టడం.. ఇవన్నీ.. ఒక్కరోజులో సాధ్యమయ్యేవి కాదు. కనీసం వారం రోజులైనా పడుతుంది. ఇక్కడ ఆశ్చర్య కలిగించే విషయం ఏంటంటే.. ఈ పోడుకు వంద మీటర్ల దూరంలోనే అటవీ శాఖ నర్సరీ మొక్కల పెంపకం ఉంది. ఈ ప్రాంతానికి నిత్యం వచ్చి వెళ్లే అధికార యంత్రాంగానికి ఇది కనిపించలేదా? పోడు వెనుక మతలబు ఏంటీ? కార్యాలయానికి ఇంత దగ్గరగా ఉన్న అధికారులు ఎందుకు పట్టించుకోలేదు? తెర వెనుక అటవీ అధికారులు హస్తముందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదేమైనా.. అటవీశాఖ కార్యాలయానికి దగ్గరలో పోడు జరగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఈ విషయంపై ఏటూరునాగారం రేంజి అధికారి అబ్దుల్ రెహమాను వివరణ కోరగా.. పోడు చేసిన విషయాన్ని గుర్తించామన్నారు. ఈ చర్యకు పాల్పడిందెవరో ఆరా తీస్తున్నామన్నారు. సంబంధిత వ్యక్తులను గుర్తించి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పనులకు ఉపయోగించిన వాహనాలను సైతం స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి...

**- బాధ్యత గల వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేయొద్దు..లి**

**- కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగడం కరెక్ట్ కాదు..**



జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం)గతంలో జడ్చర్లలో ఎప్పుడు ఇలాంటి సంస్కృతి లేదు..వంద పడకల హాస్పిటల్ నిర్మాణం కోసం నేను రెండు ఎకరాలు ఇచ్చాను..లిఎమ్మెల్యే పక్కన ఉన్న మరో రెండు ఎకరాలు ఇప్పించాలి.ప్రభుత్వం మీది ..బిఆర్ఎస్ నేతల అవినీతి, కబ్జాలు నిరూపించాలి..లినిరూపిస్తే పార్టీపరంగా కూడా చర్యలు తీసుకుంటాం.బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారునా రాజకీయ జీవితం లో అవినీతి చేయలేదు.జడ్చర్ల ప్రేమ్ రంగా గార్డెన్స్ లో ప్రెస్ మీట్ లో మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మా రెడ్డి గారు మాట్లాడుతూ..జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.మా మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు.బాధ్యత గల వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేయొద్దన్నారు.జడ్చర్ల రాజకీయాల్లో కుటుంబ సభ్యులను లాగడం ఎప్పుడు లేదన్నారు.జడ్చర్ల ఎమ్మెల్యే గా అవకాశం వచ్చింది మాకు చేతనైన అభివృద్ధి చేశామన్నారు.తరువాత వచ్చిన వాళ్ళు ఏదైనా తప్పులు ఉంటే సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు.మా అక్క మీద రెండు ఎకరాల భూమి ఎక్కడుందో నిరూపిస్తే ఇచ్చేస్తామన్నారు.వంద పడకల హాస్పిటల్ నిర్మాణం కోసం రెండు ఎకరాలు కొని నిర్మాణం చేస్తే మా మీద ఆరోపణలుచేయడమేంటన్నారు.ఎమ్మెల్యే గారు పక్కనే ఉన్న మరో రెండు ఎకరాలు కూడా హాస్పిటల్ కి ఇప్పించాలన్నారు.జడ్చర్ల నియోజకవర్గం లో చాలా చోట్ల అసైన్మెంట్ ల్యాండ్ తీసుకొని వారికి డబ్బులు ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే గారి సొంత గ్రామం లో కూడా ఇదే విధంగా చేశామని తెలిపారు.హాస్పిటల్ రోడ్డు నిర్మాణం కోసం అయ్యే ఖర్చు భరిస్తానని తెలిపారు.పాత బజారు కి భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బంది లేదని..అంబేద్కర్ చౌరస్తా వద్ద డివైడర్ ఓపెన్ ఉంటుందని తెలిపారు.స్లో అయ్యి రైట్ తీసుకొనివెళ్లొచ్చన్నారు.ఎర్రగుట్ట లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులకుదక్కాలన్నారు.అర్హులైన వారికి కేటాయించి మిగతా వారిని ఖాళీ చేయిస్తే మాకేం అభ్యంతరంలేదన్నారు.ఎన్నికల తరువాత ఇండ్లను కొంతమంది ఆక్రమించుకుంటే మాకేం సంబంధం అన్నారు.అయినా అధికారులు విచారణ చేపట్టి నిజమైన లబ్దిదారులకు ఇండ్లు కేటాయించాలన్నారు.ఉద్దండపూర్ పరిహారం విషయం లో ఎలాంటి అవకతవకలు జరగలేదని...కెసిఆర్ ని ఒప్పించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ముప్పై శాతం పెంచామని గుర్తు చేశారు.మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ఘనంగా మైసమ్మ బోనాల ఉత్సవం





రామగుండం జూన్ 29, (నిజం న్యూస్) ఆదివారం రోజున,రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ఆషాఢమాస మైసమ్మ బోనాలు అత్యంత భక్తిశ్రద్ధలతో.. శోభాయమానంగా నిర్వహించారుఈ ఉత్సవంలో ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. వారు అమ్మవారికి బోనం సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాల మధ్య సాగిన ఈ వేడుక స్థానిక మహిళా నాయకుల్లో ఉత్సాహాన్ని కలిగించింది ఈ సందర్భంగా..డివిజన్ స్థాయి నాయకులు,మహిళ అధ్యక్షురాలు,యువత నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో..హాజరయ్యారు. మహిళలు సంప్రదాయ వేషభూషలతో హరిదాసు,పతాలు, కోలాటాలతో అమ్మవారి సేవలో నిమగ్నమయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఎంఎల్ఏ కుటుంబం తరఫున ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహిళా విభాగం సభ్యులకు మరియు కార్యకర్తలకు మనాలి రాజ్ ఠాకూర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆషాఢమాసం శుభతిథిలో స్థానిక సంప్రదాయాలను పాటిస్తూ..ప్రజల అభ్యున్నతిని కోరుకుంటూ, జరుపుకున్న మైసమ్మ బోనాలు నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

# మైసమ్మ బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే





రామగుండం జూన్ 29, (నిజం చెపుతా%శీ%) రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ఘనంగా నిర్వహించిన, మైసమ్మ బోనాల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మైసమ్మ తల్లి గుడికి చేరుకున్న ఆయన ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆషాఢ మాసం సందర్భంగా..ప్రతి ఏటా నిర్వహించే ఈ బోనాల పండుగను ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "తెలంగాణ సంప్రదాయాలకు ప్రతిరూపమైన బోనాల పండుగ మా ప్రజల అష్టైశ్వర్యాలకు సంకేతం. మైసమ్మ తల్లిని పూజించడమూ, బోనాలను సమర్పించడమూ మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనం,"అన్నారుఈ కార్యక్రమంలో.. ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్,స్థానిక ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల నాయకులు,పార్టీ నాయకత్వం, కార్యకర్తలు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణం సంప్రదాయ సంగీతం,డప్పులు,శివన్నల ఊరేగింపులతో సందడిగా మారింది. అంతేకాకుండా..కార్యక్రమ నిర్వాహకులకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా,ఆరోగ్యంగా, అభివృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు.

# గోప్లాపూర్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద త్రాగునీటి సమస్యకు త్వరిత పరిష్కారం.

జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం) ప్రజలకు త్రాగునీటి వరం అందించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.సమస్య చెప్పగానే పరిష్కారం %-% గోప్లాపూర్ దేవాలయం వద్ద బోరు వేయించిన ఎమ్మెల్యేమాట ఇచ్చి పని చేసి చూపిన నాయకుడు.ప్రజల సమస్యే తన సమస్యగా భావించే ఎమ్మెల్యే.జడ్చర్ల మండలంలోని గోప్లాపూర్ గ్రామంలో కట్ట మైసమ్మ దేవాలయం వద్ద త్రాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి తెలియజేయగా, వెంటనే స్పందించి ఈ రోజు బోరు వేయించారు. గ్రామస్తులు ఈ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకి గొప్లపూర్ మాజీ సర్పంచ్ చెన్నయ్య. మార్కెట్ డైరెక్టర్ వనం కృష్ణయ్య మాజీ సర్పంచ్ రమణ రెడ్డి. సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు గుర్రాల ఆంజనేయులు మరియు



గ్రామస్తులు.కృతజ్ఞతలు తెలియజేశారు

# కొత్త క్వార్టర్లు నిర్మించడం కాదు.. సొంత ఇంటి పథకం అమలు చేయండి




రామగుండం జూన్ 29 (నిజం న్యూస్) తుమ్మల రాజారెడ్డి సొంత ఇంటి పథకం అమలు చేయమంటే క్వార్టర్లు నిర్మిస్తాం అంటున్నారు..ఎవరి స్వలాభం కోసం ఈ నిర్మాణాలు అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ప్రశ్నించారు. ఆర్జీ.వన్ బ్రాంచ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కార్మికులకు నయా పైసా ఖర్చు లేకుండా కంపెనీకి భారం లేకుండా,ప్రభుత్వానికి లాభంగా ఉండేలా సొంతిల్లు పథకాన్ని అమలు చేయాలని మేము మూడు సంవత్సరాలుగా, కోరుతున్నాం.కానీ యాజమాన్యం మాత్రం 450 కోట్లతో క్వాటర్లు కడతామని చెబుతుంది.ఇప్పటికే 50 సంవత్సరాల పైబడిన క్వాటర్లు 60 శాతం వరకు ఉన్నాయంటే మొత్తం కొత్త క్వాటర్ల నిర్మాణానికి వేల కోట్లు అవసరం అవుతాయి,అని కొత్త క్వార్టర్ల నిర్మాణం ఎవరి స్వలాభం కోసమని అన్నారు.మేము సవాల్ చేస్తున్నాం ఒక్క ఎకరం స్థలం ఇవ్వండి 22 లక్షల్లో కార్మికులకు ఇల్లు కట్టి చూపిస్తాం.కంపెనీకి కార్మికుడికి భారం లేకుండా ప్రభుత్వానికి పేరు వచ్చేలా ప్రణాళిక సిద్ధంగా ఉంది అని,ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో..బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు,ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్,సాయా రెడ్డి,ఎస్కే గౌస్,సానం రవి,దాసరి సురేష్,ఈద వెంకటేశ్వర్లు,వంగల శివరాం రెడ్డి,జె. సత్యనారాయణ, శశికిరణ్,శ్రావణ్,ఇలుగాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలోకి...**

**- ఆనందం వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్**



జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం) రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్ యాదవ్ అన్నారు. రైతు భరోసా డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజుల వ్యవధిలో రైతు భరోసా నిధులను 9వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రికార్డు నెలకొల్పిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడంతో పాటు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కొనియాడారు. 10 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతులపై ఉన్న చిత్తశుద్ధితో పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం... వానాకాలానికి సంబంధించి రైతు భరోసా నిధులు విడుదల చేసింది. ఈసారి ఎకరాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి రైతు ఖాతాలో పెట్టుబడి సాయం జమ చేస్తామని చెప్పింది. అన్నమాట ప్రకారమే భవిష్యత్తులో రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు చేస్తారని మాట్లాడారు

# వ్యాయామ ఉపాధ్యాయులు రామదాసు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 28(నిజం న్యూస్) వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నబోయిన రామదాసు పదవి విరమణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని రామదాసు - రమాజ్యోతి లను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, మేరుగు లక్ష్మణ్ బాబు, కూచన శ్రీనివాస్, దూలం రాజేందర్, డ్యాగల శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించిన పురపాలిక చైర్ పర్సన్ శ్రీమతి కోనేటి పుష్పలత

జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం) లిపురపాలిక పరిధిలోని 3వ వార్డు సత్యనారాయణ స్వామి కాలనీలో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూపాయలు 3లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఈరోజు పురపాలక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత భూమి పూజ చేసి



పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సతీష్,కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, నాయకులు కోనేటి నరసింహులు, రాజేష్,నరసింహ, రమేష్,కృష్ణ నాయక్, దిగంబర రావు, నార్యానాయక్,శ్రీనివాసులు,సుభాష్ కాలనీ వాసులు పాల్గొన్నారు

# పిల్లలకు విధిగా టీకాలు వేయించాలి...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 29 :- ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను రక్షించడం కోసం నిర్దిష్ట సమయాలలో నిర్ణీత టీకాలను శిశువులకు వేయించాలని సీనియర్ ఫార్మసిస్ట్ ప్రభుదాస్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పిల్లలు పుట్టిన వెంటనే అందించే టీకాలు ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించే రక్షణ కవచాలు అని అన్నారు. సకాలంలో టీకాలు వేయించకపోతే డిప్తీరియా, పెట్టీసిస్ ,టెటనస్ వంటి వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉచితంగా టీకాలు వేయిస్తున్నందున వాటిని సద్వినియోపరుచుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రజలలో అవగాహన కలగడం వలన శిశు మరణాలను చాలావరకు నివారించగలిగామని ప్రభుదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, రేలంగి బాపిరాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట యువ డిగ్రీ లెక్చరర్‌కు డాక్టరేట్

**- అభినందించిన 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం..**
**- వ్యవసాయంలో నూతన శాస్త్రీయ దిశలో డా. మొగిలిచెర్ల సురేందర్ కృషి మరువలేనిది..**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 29(నిజం న్యూస్)నర్సంపేటకు పట్టణానికి చెందిన శ్రీ మొగిలిచెర్ల సాంబయ్య - లక్ష్మి గార్ల దంపతుల చిన్న కుమారుడు డా" మొగిలిచర్ల సురేందర్ ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో డిగ్రీ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డా.మొగిలిచెర్ల సురేందర్ ఇటీవలే ఒస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో "వరి పంటల దిగుబడి పెంపుకోసం హైబ్రిడ్ మెషిన్ లెర్నింగ్ మరియు సమగ్ర పంట నిర్వహణ సాంకేతికతల ఆధారంగా అభివృద్ధి చేసిన ప్రిసిషన్ అగ్రికల్చర్ ఫ్రేమ్‌వర్క్" (హైబ్రిడ్ మెషిన్ లెర్నింగ్ మరియు ఇంటిగ్రేటెడ్ క్రాప్ మేనేజ్‌మెంట్ టెక్నిక్‌లను ఉపయోగించి వరి పంటలలో దిగుబడి ఆప్టిమైజేషన్ కోసం ఖచ్చితమైన వ్యవసాయ చట్రం ) అనే అంశంపై ఆయన డాక్టరేట్‌ను పూర్తి చేశారు. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ ఉపేంద్రకుమార్ (ఎంజెసీఈటీ, హైదరాబాద్) గారు మార్గదర్శకులుగా ఉన్నారు. డా.సురేందర్ గారు గతంలో అఖిల భారత స్థాయిలో గేట్ పరీక్షలో ర్యాంక్ సాధించి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ లో ఎం.టెక్ పూర్తి చేశారు. విద్యా రంగంలో ప్రతిభను నిరూపించుకుంటూ పరిశోధనలో కూడా విశేష కృషి చేశారు.డా. సురేందర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎం.టెక్ చదివే సమయంలో, అలాగే బెంగళూరు మరియు హైదరాబాద్ లో ఇంటర్న్‌షిప్ చేసే అనుభవాలే తనలో పరిశోధన పట్ల గాఢమైన ఆసక్తిని కలిగించిందని, అదే ఆసక్తి అతన్ని శాస్త్రీయ పరిశోధనల దిశగా నడిపించిందని తెలిపారు. అంతేకాక, సవాళ్లను ఎదుర్కొంటున్న వరి పంట సాగులో, లాభాలను పెంచడం ద్వారానే యువతను వ్యవసాయంలోకి ఆకర్షించవచ్చని ఆయన నమ్మకం. భవిష్యత్తులో ఆహార భద్రతను సాధించాలంటే రైతుల ఆదాయం పెరగాల్సిన అవసరం ఉంది అన్న స్పష్టతతో, ఆయన వ్యవసాయ రంగాన్నే తన పరిశోధనలో ప్రాధాన్యంగా ఎంచుకున్నారు. వారి పిహెచ్.డి పరిశోధనలో వరి పంటల దిగుబడిని మెరుగుపరిచే దిశగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), డీప్ లెర్నింగ్ (%ణూ%), మిషన్ లెర్నింగ్ (%మీూ%) మరియు ఇమేజ్ ప్రాసెసింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగించారు. ఈ సాంకేతికతల ద్వారా పంటల వ్యాధుల గుర్తింపు, పోషక లోపాల గమనింపు, సరైన సమయంలో తగిన ఎరువులు మరియు మందుల సూచన,



నకిలీ విత్తనాల గుర్తింపు వంటి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా ' ను అభివృద్ధి చేశారు.దీనివల్ల పంట దిగుబడి, రైతు ఆదాయం రెండూ మెరుగవుతాయని ఆశిస్తున్నారు.అభివృద్ధి చేసిన ఈ ఫ్రేమ్‌వర్క్‌ను డ్రోన్ టెక్నాలజీతో పాటు మొబైల్ ఫోన్ల ద్వారా సులభంగా ఉపయోగించగలిగేలా రూపొందించడం జరిగింది. దీని ద్వారా రైతులు ఖర్చు తగ్గించుకొని దిగుబడిని పెంచుకునే అవకాశాన్ని పొందగలుగుతారు. ఇది శాస్త్రీయ పరిజ్ఞానాన్ని గ్రామీణ వ్యవసాయానికి చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిశోధన యువతలో పరిశోధనాపట్ల ఆసక్తిని పెంచుతుందని, గ్రామీణ వ్యవసాయాన్ని ప్రేరేపించే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడానికి ఇది ఒక ఆదర్శంగా నిలుస్తుందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. డా. సురేందర్ గారికి మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన డా. సురేందర్ ఒక యువ శాస్త్రవేత్తగా ఇంత గొప్ప స్థాయికి ఎదగడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఆయన పరిశోధన రైతుల ఆదాయాన్ని పెంచే స్మార్ట్ అగ్రికల్చర్ టెక్నాలజీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని కాలనీ వాసులు,నర్సంపేట వాసులు అభినందించారు.లి

# సుపరిపాలనలో తొలి అడుగు



**- ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు**

బాపట్ల (నిజం చెపుతాం ) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతాజీ ప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలతో,పార్లమెంటు పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలకులతో కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని, సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి తెలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేయడం జరిగింది.

# చిరు వ్యాపారులకు, నిరుపేదలకు.. ప్రత్యామ్నాయం చూపించండి..

రామగుండం జూన్ 29, నిజం చెపుతాం బిజెపి దళిత మోర్చా నాయకుడు మచ్చ విశ్వాస్శనివారం రోజున, (నిన్న)గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో..కాంగ్రెస్ నాయకులు,మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి రామగుండం కార్పొరేషన్ పరిధిలో.. జరుగుతున్నటువంటి కూల్చివేతల గురించి మాట్లాడుతూ...పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటుగా,నడి చౌరస్తాలో మాట్లాడుతున్న అని మరచిపోయి ఓ బీజేపోడు,ఓ ముసలోడు, సింగరేణోడు అంటూ.. సంస్కారం లేకుండా మాట్లాడడం జరిగింది. దీనిని భారతీయ జనతా పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం. మేము సంస్కారం ఉన్న వ్యక్తులము కాబట్టి,దేశం కోసం ధర్మం కోసం కొట్లాడుతున్న,పార్టీలో ఉన్నాం కాబట్టి నీ లెక్క సంస్కారం లేని మాటలు మేము మాట్లాడలేముమేము ఈ రామగుండం ప్రాంతంలో అభివృద్ధిని కాంక్షించాం కాబట్టే కూల్చివేతల కోసం ఏనాడు మాట్లాడలేదు.మీరు ఎటువంటి అభివృద్ధి ప్రణాళిక ప్రజల ముందు చెప్పకుండా,చిరు వ్యాపారుల మరియు నిరుపేదల కడుపు కొడుతూ..వారికి ప్రత్యామ్నాయం చూపకుండా,అభివృద్ధి, అభివృద్ధి అంటూ..చేస్తున్న మాయ మాటలను అందరూ గమనిస్తూనే ఉన్నారు. మేము భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.మీకు దమ్ముంటే ఈ కూల్చివేతల వెనకాల ఉన్న మాస్టర్ ప్లాన్ ఏంటో బయట పెట్టండి.మీరు ఈ ప్రాంతానికి చేస్తామన్న అభివృద్ధి ప్రణాళిక ఏంటో ప్రజల ముందు ఉంచండి.అసలు అభివృద్ధి మీ వ్యక్తిగతం కోసమా? లేదా ప్రజల కోసమాషాపింగ్ కాంప్లెక్స్ లు కడతామని బాకాలు ఊదుతున్న మీరు ఆ షాపింగ్ కాంప్లెక్స్ లు నిరుపేద,నిరుద్యోగ యువతకు లేదా చిరు వ్యాపారులకు ఎలా కేటాయిస్తారో ఒక రెఫరండంను ప్రజల ముందు ఉంచండి. అసలు ఈ కాంప్లెక్స్ లు ప్రజల కోసమా?మీ పార్టీ నాయకుల కోసమా?అని ప్రజలు ఎన్నో అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. నిక్కచ్చిగా ఆ అనుమానాలకు ప్రజల సాక్షిగా..మీరు సమాధానం ఇవ్వండి. మీరు నిజంగా చేసేది అభివృద్ధే అయితే, ప్రజల కోసం మేము కట్టుబడి ఉన్నాం.కానీ ఇష్టానుసారంగా మీరు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు.నిన్న మహంకాళి స్వామి మాట్లాడుతూ... ఏడాదిన్నరలో 900 కోట్ల రూపాయలతో



అభివృద్ధి చేస్తున్నామని,పత్రికా విలేకరుల ముందు చెప్పడం జరిగింది. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే,ఆ తొమ్మిది వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుండి వచ్చాయి,అట్టి నిధులను ఏ పనుల మీద ఎక్కడెక్కడ వినియోగిస్తున్నారో..శ్వేత పత్రం విడుదల చేయాలని,భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం..

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు షురూ చేసిన ఏటూరు నాగారం పోలీసులు

**- జాతీయ రహదారి పక్కన ముళ్లపోదల తొలగింపు %-% హెల్మెట్ తప్పనిసరి అంటూ ప్రజలకు అవగాహన**

ఏటూరు నాగారం,జూన్ 29(నిజం చెపుతాం)రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో, వాహనదారుల భద్రత కోసం ఏటూరు నాగారం పోలీసులు ముందంజ వేశారు. ఈరోజు ఎస్ఐ ఎన్. రాజకుమార్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఏటూరు నాగారం నుండి ముళ్లకట్ట బ్రిడ్జి వరకు జాతీయ రహదారి పక్కన పెరిగి ఉన్న ముళ్లపోదలను జెసిబి సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ %-% "జాతీయ రహదారిపై వాహనదారులకు వీక్షణానికి అంతరాయం కలిగించే విధంగా ముళ్లపోదలు పెరిగి ఉన్నాయి. ఇవి రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. గతంలో జరిగిన కొన్ని



ప్రమాదాల తర్వాత సమస్యను గుర్తించి వెంటనే చర్యలు ప్రారంభించాం," అని తెలిపారు.ఈ చర్యలు కేవలం శుభ్రత కోసమే కాక, ప్రమాద నివారణ లక్ష్యంతో చేపట్టినవని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం ఎంతో ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుళ్లు సుధాకర్, గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది తమ చేతుల్లో కట్టెలు, కత్తెరలు పట్టుకుని స్వయంగా ముళ్లపోదలను తొలగించడంలో పాల్గొనడం ప్రజల్లో సానుకూల స్పందన కలిగించింది.ప్రజల స్పందన:పోలీసుల చర్యలను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. "ఇలాంటి చర్యల వల్ల ప్రమాదాలు తగ్గుతాయి. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాల్సిందే," అని స్థానిక వృద్ధుడు ఒకరు వ్యాఖ్యానించారు. యువతలోనూ ట్రాఫిక్ నియమాల పట్ల చైతన్యం పెరగాలని వారు కోరుతున్నారు. ఎస్ఐ రాజకుమార్ పేర్కొంటూ %-% "ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించటం, వేగ నియంత్రణ పాటించటం, మొబైల్ వాడకాన్ని నివారించటం వంటి సూచనలు పాటిస్తే, ప్రమాదాల సంఖ్య తగ్గడం ఖాయం. పోలీసులు మాత్రమే కాకుండా ప్రజల సహకారంతోనే రహదారులపై భద్రత కాపాడగలం," అని తెలిపారు.


# పిల్లలకు విధిగా టీకాలు వేయించాలి...





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 29 :- ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను రక్షించడం కోసం నిర్దిష్ట సమయాలలో నిర్ణీత టీకాలను శిశువులకు వేయించాలని సీనియర్ ఫార్మసిస్ట్ ప్రభుదాస్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పిల్లలు పుట్టిన వెంటనే అందించే టీకాలు ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించే రక్షణ కవచాలు అని అన్నారు. సకాలంలో టీకాలు వేయించకపోతే డిప్తీరియా, పెట్టీసిస్ ,టెటనస్ వంటి వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉచితంగా టీకాలు వేయిస్తున్నందున వాటిని సద్వినియోపరుచుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రజలలో అవగాహన కలగడం వలన శిశు మరణాలను చాలావరకు నివారించగలిగామని ప్రభుదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, రేలంగి బాపిరాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# కైట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో చదివిన పూర్వ విద్యార్థి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందంగా ఉంది...





**- "చైర్మన్ పోతుల"**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 29: కైట్ ఇంజనీరింగ్ కాలేజీలో 2006 సంవత్సరం విద్యార్థి సరగం శ్రీధర్ ఆయన కైట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని ఒక అమెరికన్ కంపెనీకి వైస్ చైర్మన్ గా ఉంటూ గడిచిన 19 సంవత్సరాలలో ఎంతో మంది ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులకు వివిధ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించారని అటువంటి వ్యక్తి ఈరోజు కైట్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు తన ఎదుగుదలను వివరించి వారిని కూడా మంచి ప్రయోజకులను చెయ్యాలని ఉద్దేశంతో వారికి ఇంటర్వ్యూలో ఏ విధంగా సమాధానాలు చెప్పాలి అనే దానిపై సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారనీ ప్రస్తుతం శ్రీధర్ సాఫ్ట్వేర్ కంపెనీల అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీగా ప్రభుత్వం తరపున ఎక్కడైనా ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించి ఏదైనా మీట్ పెడితే శ్రీధర్ అక్కడకు వెళ్లి మొత్తం ఆ ప్రోగ్రామ్ అంతా ఆర్గనైజ్ చేస్తారని కైట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మన్ పోతుల విశ్వం మీడియాకు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ రామకృష్ణ, గోపి ,వై శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# యజ్ఞం హాస్పిటల్ ఆధ్వర్యంలో పేరలి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




బాపట్ల( నిజం చెపుతాం) కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి కాంప్లెక్స్ లో యజ్ఞ హాస్పిటల్ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బాపట్ల యజ్ఞ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ ,డాక్టర్ బి.మాధవి ,డాక్టర్ టీ.పవన్ కుమార్ పాల్గొని 250 మందికి బిపి,షుగర్,యూరిక్ యాసిడ్, లిపిడ్ ప్రొఫైల్,హెచ్ బి ఏ 1 సి ,ఈ సి జి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి ఈ ఓ బెల్లంకొండ వెంకటేశ్వరరావు,శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, మద్దిబోయిన బుల్లియ్య, యజ్ఞ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితులకు అఖండ ఫౌండేషన్ ఆర్థిక సాయం..



బాపట్ల (నిజం చెపుతాం)అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ కోరారు. కర్లపాలెం మండలం యాజలి పంచాయతీ మామిడాల వారిపాలెం లో శనివారం అగ్నిప్రమాదం సంభవించి గృహం దగ్ధమవగా ఇంటి యజమాని మామిడాల ఏడుకొండల కు ఆదివారం బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల సతీష్, ఉమ్మారెడ్డి రామారావు, మాడసాని బాలాజీ, జి. ఆంజనేయులు, మామిడాల హనుమంతరావు, నాగేశ్వరరావు, కామేశ్వరరావు, పల్లప్రోలు ఆంజనేయులు, అఖండ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై చేసిన దాడిని ఖండిస్తున్నాం.



కోదాడ, జూన్ 29( నిజం చెపుతాం) నిన్న మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై కొంతమంది దుండగులు దాడి చేసిన సంఘటనను ఖండిస్తూ... కోదాడ పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు మహా న్యూస్ ఛానల్ కోదాడ స్టింగర్ తోటపల్లి నాగరాజు చేపట్టిన నిరసన కార్యక్రమానికి జర్నలిస్టు సంఘుల రాష్ట్ర నాయకులు కారింగుల అంజన్ గౌడ్ మరియు ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చింత బాబు మాదిగ మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పంది తిరుపతయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా న్యూస్ ఛానల్ పై దాడి చేయడం ఎంతో విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న జర్నలిస్టులు. వార్తలను సేకరించి వారి వారి ప్రధాన కార్యాలయాలకు పంపిస్తుంటారు ఈ క్రమంలో వార్తలను ఆపేందుకు కొంతమంది కుట్రలను పన్ని, వార్తలను ఆపేందుకు ప్రధాన కార్యాల పై దాడి చేయడం ఎంతో హేయమైన చర్య అని విమర్శించారు. ఏబీఎన్ పిడమర్తి గాంధీ, హెచ్ఎం.టీవీ పూర్ణ చందర్ రావు, 6టీవీ మరికంటి లక్ష్మణ్, బిగ్ టీవీ వెంకట్ నారాయణ, సివిఆర్ చంద్ర శేఖర్, సూపర్ టీవీ శ్రీ హరి, సూర్య టీవీ శ్రీను. ప్రింట్ మీడియా విజయ క్రాంతి లావుడ్య రమేష్, నినాదం నరేష్, తెలంగాణ పత్రిక సైదులు, నిజం చెపుతాం శివ, మన తెలంగాణ రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాత్రమే నిజాయతీగా పోరాటం చేస్తోంది

**- వై.ఎస్. షర్మిల**

**- కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం**

మచిలీపట్నం, జూన్ 29,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మీద నిజాయితీతో పోరాటం చేస్తోంది వక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు.ఆదివారం మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో షర్మిల మాట్లాడుతూ దేశంలో అనేక పార్టీలు కేంద్రం లోని బిజెపి తో కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీలు కూటమి పేరుతో బిజెపికి తోత్తుల్లాగ వ్యవహ రిస్తున్నాయని విమర్శించారు.ప్రతిపక్ష పార్టీ వైసిపి కూడా ప్రధాని నరేంద్ర మోడి కి విధేయంగానే ఉందని అన్నారు.ఈ పార్టీలు రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర విభజన తరువాత కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి ఏమి చేసిందని నిలదీశారు.రాజధాని అమరావతికి నిధుల కేటాయింపు లేదని,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రత్యేక ప్యాకేజీలు లేవని అన్నారు.అలాగే తెలుగు ప్రజల గుండె కాయ వంటిది విశాఖ ఉక్కు కర్మాగారం మూతపడే పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.దీని గురించి కేంద్రంతో అధికారంలో ఉన్న టిడిపి,జనసేనా పార్టీలు ఎందుకు పోరాటం చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నంత కాలం కేంద్రానికి లొంగిపోయి పనిచేశారని ధ్వజమెత్తారు.రాష్ట్ర సమస్యలపై కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే నిజాయతీగా పోరాటాలు చేస్తోందని చెప్పారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా వస్తుందని అన్నారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవి వరిస్తుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే ఆంధ్ర రాష్ట్రానికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని స్పష్టం చేసారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం కలిగి ఉన్నారని తెలిపారు.ఇక పోతే రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా దెబ్బ తిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.జరిగిన నష్టాన్ని భర్తీ చేయటానికి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు.క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి పూర్వ వైభవం తప్పకుండా వస్తుందని



ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు ధనేకుల మురళీ మోహన్,గెల్లి కృష్ణ,అబ్దుల్ మతీన్,తదితరులు పాల్గొన్నారు.తొలుత పట్టణంలోకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్ షర్మిలను వూరేగింపుగా తీసుకు వచ్చారు.పట్టణంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే బందరు నియోజక వర్గ కార్యకర్తల సమావేశంలో వైయస్ షర్మిల ప్రసంగించారు.

# జిల్లా వ్యాప్తంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలు అభినందనీయం....తాంద్ర సాంబశివరావు

బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల పట్టణం కొత్త బస్టాండ్ ఏరియా లో గల ఎకో హౌస్ కాంప్లెక్స్ లో మానవతా స్వచ్ఛంద సంస్థ వారిచే యోగా నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిన యోగ గురువులకు ఏర్పాటు చేసిన సన్మాన సభా కార్యక్రమంలో అమెరికా లోని క్యాలిఫోర్నియా ప్రాంతానికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీ జంద్యాల రవి, బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్ పురుషోత్తం లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. కార్యక్రమంలో ముందుగా అమెరికా కు చెందిన ప్రముఖ గుండె సంబంధ వైద్య నిపుణులు డాక్టర్ జంద్యాల రవి గుండె జబ్బులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర మాట్లాడుతూ, మానవతా స్వచ్ఛంద సంస్థ ఏర్పడిన అనతి కాలంలోనే బాపట్ల లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా నిస్వార్ధంగా చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. వయస్సులో పెద్దవారు, ప్రముఖులు మరియు విశ్రాంత ఉద్యోగులు అందరూ కలిసి సేవాదృక్పథంతో డాక్టర్ శరత్ బోస్ గారి సారధ్యంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పేరుతో అందిస్తున్న సేవలు అమోఘం అని తెలియ జేశారు. యోగా శిక్షణలోనూ మరియు యోగాంధ్ర ర్యాలీలలోనూ బాపట్ల ప్రాంతానికి చెందిన ప్రముఖ యోగ గురువులు అల్లాడి రవి కుమార్ మరియు ధూళిపాళ్ల శైలజ లు అద్భుతమైన పాత్ర పోషించి అనేక మందిని యోగా శిక్షకులుగా తయారు చేయటం శుభ సూచకం అని తెలియ జేశారు. ప్రధానమంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రిలు పాల్గొనటమే కాకుండా దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన వైజాగ్ యోగాంధ్ర ర్యాలీలలో సైతం బాపట్ల ప్రతిభను చాటిన యోగా గురువులకు శుభా కాంక్షలు మరియు అభినందనలు తెలియ జేశారు. డాక్టర్ శరత్ బోస్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం లతో కలిసి యోగా గురువులు రవి కుమార్ మరియు ధూళిపాళ్ల శైలజ లను దుస్సాలువాలతోను పుష్ప గుచ్చాలతోను సన్మానించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున శుభా కాంక్షలు తెలియ జేశారు. యోగాంధ్ర ర్యాలీలోనూ ముఖ్యంగా బాపట్ల ప్రాంతములో నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న ప్రముఖ యోగా గురువులు ధూళిపాళ్ల శైలజ కు మాజీ సైనికులు ప్రత్యేకంగా సన్మానించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రముఖులలో ఒకరైన వంకాయలపాటి హరిబాబు సలహాల మేరకు ఆస్ట్రేలియాలో ఉంటున్న ముత్తవరపు హిమబిందు పంపించిన యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పేదరికంలో ఉంటూ ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం మెరిట్ లో చదువుతున్న సజ్జా నందు భవానీ అనే విద్యార్థిని తండ్రి కి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు అటు మాజీ సైనికులకు ఇటు ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలకు గాను రాష్ట్ర మాజీ సైనిక




సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు ను మరియు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి డాక్టర్ బి శరత్ బోస్ అధ్యక్షత వహించగా మానవతా స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు హరి ప్రసాద్, కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ సూరిబాబు, కోశాధికారి కేశవులు, శాంతారాం, సత్యనారాయణ, విజయ్ కుమార్, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు %జష్ట్రజ% కృష్ణా రావు, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, రాంప్రసాద్ రెడ్డి, వెంకట కృష్ణా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శం

**- హుజూర్ నగర్ సిఐ చరమందరాజు**

గరిడేపల్లి జూన్ 29 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఆదివారం రోజు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ చరమంద రాజు పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగిర్దర్ ఆగడాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు. చాకలి మంగలి కుమ్మరి దూదేకుల ఇలా బహుజనుల ను ఏకం చేసి మొగల్ చక్రవర్తి ఔరంగజేబును పరిగెత్తించి గోల్కొండ ఖిల్లా ను ఏడు నెలలు పాలించిన సాహస వీరుడు సర్వాయి పాపన్న మహారాజ్ అన్నారు. కేవలం 12,000 మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో భువనగిరి కోటను కేంద్రంగా చేసుకొని 30 సంవత్సరాలు పాలించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేటి యువత పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని పాపన్న జీవితం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించారు. యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు, ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్, గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్, బత్తిని ధర్మయ్య గౌడ్, చామకూరి గురుస్వామి గౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్, అనంతు చంద్రయ్య గౌడ్,



చామకూరి అంజి గౌడ్, అనంతు వీరబాబు గౌడ్, మండవ సైదులు, రాయి కింది వెంకన్న, బత్తిని శివ, పోలంపల్లి అంజి, మెల్సు ఉపేందర్, మండవ రవికుమార్, అనంతు బిక్షం, బండి తిరపయ్య, బత్తిని గురుస్వామి, చామకూరి మహేష్ పోలంపల్లి హుస్సేన్, చామకూరి వెంకటప్పయ్య, నేలపట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరు

- జిల్లా నూతన కమిటీ ఎన్నిక..
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యహా
- ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 29 నిజం చెపుతాంతెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనిహాతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఆదివారం వనపర్తిలోని రెడ్డి భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్హాటీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు.అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.గత ప్రభుత్వానికిహాఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు.హాజిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్రహాఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ...జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి




వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు అంబటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, జోగులాంబ-గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.హా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది.అధ్యక్షుడుగా అంబటి స్వామి, ఉపాధ్యక్షులుగా శివన్న యాదవ్, కుమారస్వామి నాయుడు, డేగ శేఖర్, జే.పర్వతాలు, బండి రాజు, బాల ముకుందం,హాకార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శేఖర్, చెన్నయ్య, బాలరాజు, బంకల రవీందర్,నాగభూషణం, కోశాధికారిగా పవన్ కుమార్, ఆర్గనైజన్ కార్యదర్శి విష్ణువర్ధన్ సాగర్,హా కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, శివశంకర్, ముజీబ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు.హాతదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఉస్సేన్, నిరంజన్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా సహదేవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

